



# సూర్య

www.suryaa.com

బుధవారం, 11 జూన్ 2025

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 14


## వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి

# రైతులను ఆదుకోవడం ప్రభుత్వ ధ్యేయం

**– బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత**



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : వ్యవసాయాన్ని లాభసాటిగా తయారుచేసి, రైతులను అన్ని విధాల ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితా పేర్కొన్నారు. పుట్టప ర్తి మండలంలోని పెదపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో కలిసి మంత్రి సవితా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలను ప్రభుత్వ సబ్సిడీతో రైతులకు అందిస్తోందని తెలిపారు. ఇది రైతు మేలు కోరే మంచి ప్రభుత్వమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూన్ 21 నుంచి అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత కింద 7000 కేంద్రం ఇచ్చే 2000 కలిపి మొత్తం రూ .9000 డబ్బులు జమ చేస్తోందని తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పోలవరం రాజధాని నిర్మాణంతోపాటు ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని రైతు సంక్షేమ ప్రభుత్వంగా అభివర్ణించారు. గత వైసిపి పాలనలో రైతు సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఎస్సీ , ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీ తో డ్రిప్పు ,స్ప్రింకర్లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. 2014 నుంచి 19 వరకు అప్పటి టిడిపి ప్రభుత్వం హయాంలో సుమారు 1400 కోట్లు రైతుల వ్యవసాయ పరికరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వ్యవసాయంలో కూడా డ్రోన్ టెక్నాలజీతో రైతులకు ఖర్చు తగ్గించి ఆదాయాన్ని చేకూర్చే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటమి ప్రభుత్వం రైతుల ముందుకు తీసుకొచ్చిందని తెలిపారు ప్రతి ఒక్కరూ నూతన టెక్నాలజీని అలవ ర్చుకోవాలని

మిగతా 4లో



## పబ్లిక్ హెల్త్ యూనిట్, తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం

**– సమర్థవంతంగా సేవలందించేందుకు నిరంతరం కృషి**

**– మంత్రి సత్య కుమార్ యాదవ్**

తాడిమర్రి, మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా రెండు ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండల కేంద్రంలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్, తహసీల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని మంగళవారం మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా గ్రామీణ ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని , గ్రామీణ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఆరోగ్యరంగానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రాణం పోస్తోంది. అని తెలిపారు. అలాగే, ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా, వేగంగా అందించేందుకు

మిగతా 2లో

# విత్తన వేరుశనగ పంపిణీ..

**– రైతులకు త్వరలోనే అన్నదాత సుఖీభవ నిధులు జమ..**

**– రైతులకు నిరంతరాయంగా ఏడు గంటల విద్యుత్ పంపిణీ..**

**– ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్..**



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ లో రైతులు పంటలు సాగు చేసుకోవడానికి సబ్సిడీ తో విత్తన వేరుశనగకాయలను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మంగళవారం కుమ్మర వాండ్ల పల్లి గ్రామంలో రైతులకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన మొదటి నెలలోనే దేశ చరిత్రలో లేని విధంగా సామాజిక పింఛన్లు పెంచి అందజేయడం జరిగిందన్నారు. అలాగే దీపం పథకం కింద మూడు ఉచిత సిలిండర్లు అందజేస్తున్నట్లు వివరించారు సూపర్ సిక్స్ హామీలలో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాలో ఈనెల 12 నుంచి 14వ లోపు ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ 15000 చొప్పున ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ నెలలోనే పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుం దని, అలాగే ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఖరీఫ్ వచ్చేసిందని రైతులకు వేరుశనగ పంపిణీ చేయలేదని వైసిపి నాయకులు గగ్గోలు పెట్టారని, కానీ అనుకున్న సమయానికి రైతన్నలకు విత్తన కాయలు అందజేస్తు న్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతులందరికీ కరెంటు కోతలు లేని పరిస్థితులను కల్పించింది గత టిడిపి ప్రభుత్వమేనని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు నిరంతరాయంగా ఏడు గంటలు ఉచిత విద్యుత్తు కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పంపిణీకి ఆద్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని, ఇన్సూరెన్స్ పంపిణీకి శ్రీకారం చుట్టింది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు. రైతాంగాన్ని ఆదుకోవాలని నిరంతరాయంగా ఆలోచన చేసే వ్యక్తి సీఎం చంద్ర బాబు అని, రైతులను ఏనాడు విస్మరించలేదన్నారు. చంద్రబాబు వస్తే వర్షాలు రావని వైసిపి దుష్ప్రచారం చేసిందని కానీ ఈ ఏడాది వేసవికాలంలో ఎండలేవని

మిగతా 2లో

# పర్యాటక కేంద్రాల్లో యోగాపై అవగాహన..

**– లేపాక్షి ఆలయ ఆవరణలో యోగాసనాలు వేసిన కలెక్టర్ టీఎస్ చేతన్**





లేపాక్షి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలి, యోగాసనాలతో శారీరక రుగ్మతలు దూరం అవుతాయని జిల్లా టీఎస్ చేతన్ అన్నారు. మంగళవారం ప్రముఖ పర్యాటక ప్రదేశం లేపాక్షి ఆలయ ప్రాంగణము నందు పర్యాటక శాఖ యోగా దినోత్సవ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమా లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా తో శారీరక రుగ్మతలు దూరం, మనసు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు వేయాలన్నారు. ప్రతిరోజు యోగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటి వద్ద లేదా పార్క్ వద్ద ప్రతీ రోజు యోగాసనాలు వేసుకోవచ్చున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధాన మంత్రి పాల్గొననున్న కార్యక్రమంలో 5 లక్షల మందితో నిర్వహించనున్నట్లు వివరించారు.మే 21 వ తేదీన పుట్టపర్తి నుండి నుండి యోగాంధ్ర ప్రారంభిండం జరిగిందని, ఇటీవల చారిత్రక ప్రదేశమైన పుట్టపర్తి నందు రెండు వేల మందితోయోగాసనాలు చేయించి నట్లు వివరించారు. కదిరి నందు సుమారు 3000 మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మూడవ పర్యటక ప్రదేశంగా మంగళ వారం ఈ కార్యక్రమం నిర్వహించుచున్నామని తెలిపారు. ప్రతి పర్యాటక కేంద్రంలో పెద్ద సంఖ్యలో ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజలందరిని ఈ కార్యక్రమంలో భాగ స్వామ్యం చేసేలా అన్ని శాఖల అధికారులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద కుమార్ , పర్యటక శాఖ అధికారి, డి ఆర్ డి పి డి, నరసయ్య, ఆయుర్వేదిక్ డాక్టర్ సాహితీ, ఐసిడిఎస్, ఆశాలు, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు,యోగ నేర్పిన గురువులు, శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, ప్రజలు, దేవస్థానం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలి




శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ బికేఎంయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వెలుగు కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేదల సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు 55 సంవత్సరాల వయసులో వారికి నెలకు 10 వేల వృద్ధాప్య ఫించన్ అందివ్వాలని డిమాండ్ చేశారు.కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబులపతి, పెద్దన్న,బాలు, వెంకటశివ, నారాయణ, లక్ష్మి నారాయణ,రాంబాబు,దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆవాస్ యోజన యూనిట్‌కు రూ.10 లక్షలు ఇవ్వాలి

**- ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అవాస్ యోజన కింద యూనిట్ కు పది లక్షలు ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టంలోని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆర్డీవో కు బి కే యం యూ జాతీయ కార్యవర్గ సభ్యులు బి కేశవరెడ్డి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సమస్యలను పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. అధికారంలోకి రాక మునుపు ఎన్నికలలో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తానని వాగ్దానం చేయడం జరిగిందన్నారు. ఇంతవరకు ఆ హామీలు అమలుకు నోచుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీలో పెండింగ్లో ఉన్న బకాయిలను వడ్డీతో తక్షణమే చెల్లించాలన్నారు. వ్యవసాయ కార్మికులందరికీ 55 సంవత్సరాల వయస్సులో నెలకు రూ. 10 వేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున గౌడ్, కుల్లాయప్ప, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేంద్ర యాదవ్, సీ.వెంకటేష్, కోయగూర పెద్దన్న, మిట్టా పవన్ , మొండిపోగల ఎర్రిస్వామి,బోయ విజయ్ కుమార్, నన్నేసాబ్, బాలయ్య అభిమానులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులు నీరు తాగడానికి అనుకూలంగా నీటి తొట్టెలు ఏర్పాటు : ఎంపీడీఓ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా పశువులు దాహార్తిని తీరుస్తూ పశువులు తాగడానికి నీరు అనుకూలంగా ఉండేటట్లు నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు.శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో ఐసిడియస్ భవనం ప్రక్కన ఏర్పాటు చేసిన నీటితొట్టెని రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ య.ఆదినారాయణ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు వేసవికాలంలోనూ,ఇతర కాలంలోనూ నీరు లేక ఇబ్బంది పడకుండా వుండటం కోసం కూటమి ప్రభుత్వం నీటి తొట్టెలు ఏర్పాటు చేసి నీరు అందించే విధంగా ప్రయత్నం చేయడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు.మండల కేంద్రంలో ఎన్నో పశువులు మరీ ముఖ్యంగా ఆవులు తాగడానికి నీరు లేక ఇబ్బంది పడేవని వాటికి అనుకూలంగా నీటి తొటి ఏర్పాటు చేసి వాటి దాహం తీర్చేవిధంగా తొట్టి ఏర్పాటు చేయడం ఎంత ఉపయోగకరమని తెలియజేశారు. మండల వ్యాప్తంగా కూడా వెంటనే పశువుల నీటి తొట్లు నిర్మాణాలు పూర్తి చేసి పశువులు తాగడానికి నీరు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీపీ ప్రభాకర్ , ఉపాధిహామీ సిబ్బంది కాయల సురేష్ యాదవ్ , కాయల మహేష్ యాదవ్ ,దాపు,గోల్కోండ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని హత్య కేసు ఛేదింపు...

**- ముద్దాయి నరేష్ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు**




అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తన్మయి హత్య కేసు చేదించాం. అని నరేష్ అనే యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామన్నారు. పోస్ట్ మార్టం లో తలకు దెబ్బ తగలడం వల్ల మృతురాలు తన్మయి చనిపోయింది అని తెలిసింది అని అన్నారు.నరేష్ కి తన్మయి కి గత మూడు నెలల నుండి పరిచయం అయింది అని గత నెల క్రితం నుండి ఇద్దరి మధ్య ప్రేమ పుట్టింది అన్నారు.
పెళ్లి చేసుకుందామని చెప్పి తన్మైని తీసుకెళ్లి రాయితో కొట్టి నరేష్ చంపేశాడు అని ఎస్పి అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ఇలాంటి వారికి చట్ట ప్రకారం శిక్ష వేసేందుకు ప్రయత్నం చేస్తాం అని ఎస్ పి స్పష్టం చేశారు. ఇలాంటి నేరాల్లో పాల్పడిన వారికి ప్రభుత్వ పథకాలు రద్దుకు సిఫార్సు, చేస్తామని వారి ఆస్తులు కూడా అటాచ్ చేస్తాం అని అన్నారు. రేప్ అనేది ఏమి లేదు...పెట్రోల్ పోసి తగలబెట్టడం లాంటివి జరగలేదు అని మీడియాకు స్పష్టం చేశారు. తన్మై తల్లిదండ్రులు మొదట బాలు అనే వ్యక్తి మీద అనుమానం ఉందని ఫిర్యాదు ఇచ్చారు అని ఎస్పి అన్నారు. తన్మై కేసులో నిర్లక్ష్యం గా వ్యవహరించిన అనంతపురం వన్ టౌన్ సిఐ రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ని సస్పెండ్ చేసాం అని అన్నారు.

# విత్తన వేరుశనగ పంపిణీ..

మొదటి పేజీ తరువాయి

వర్షాలు కూడా సకాలంలో కంటే ముందే రావడం జరిగిందన్నారు. రైతు బాగోగుల గురించి ఆలోచించేది ముఖ్యమంత్రి, కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో ఏడీఏ సత్యనారాయణ, ఏవో శ్రీనివాసులు రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో పోలప్ప, తాసిల్దార్ మురళీకృష్ణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## పబ్లిక్ హెల్త్ యూనిట్, తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభించబడింది. అలాగే శివపల్లి పినదరి గ్రామాల్లో ఆరో ప్లాంట్లు ఏర్పాటు చేయడం, తాడిమర్రి బాలుర వసతిగృహ మరమ్మతులకు రూ.14 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. ధర్మవరం నియోజకవర్గ ప్రజల సమర్థవంతంగా సేవలందించేందుకు నేను నిరంతరం కృషి చేస్తాను.అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు అంబటి సతీష్ కుమార్ ధర్మవరం మార్కెట్ అంబటి అరుణశ్రీ డి.ఎం.హెచ్.ఓ ఫైరోజు బేగం, ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో రంగారావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ సెల్వి సల్మాన్, డాక్టర్స్ హరిత, గోవర్ధన్ నాయుడు తెదేపా మండల కన్వీనర్ కుచి రాము, మండల నాయకులు ముంతిమడుగు హర్ష వర్ధన్, బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గంగలకుంట గోపాల్ రెడ్డి. బిజెపి మండల కన్వీనర్ రాము జనసేన మండల కన్వీనర్ మోహన్ గౌడ్ కూటమి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

**జిల్లా పిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి**

అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సాగుతున్న పరిపాలన ప్రతిపక్ష హోదాలో చేయాల్సిన అనేక అంశాల గురించి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి యాత్రను విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా పిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె నగరంలోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వారికి భవిష్యత్తు కార్యాచరణ పై సూచనలు చేస్తారని తెలిపారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ప్రధానంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నగరాలు పట్టణాలకు విస్తరిస్తున్న రాపిడో సేవలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రముఖ రైడ్ హైలింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన రాపిడో ఆంధ్రప్రదేశ్లో తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించింది. అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం పట్టణాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తున్నది.ఈ కీలకమైన మైలురాయి ద్వారా, రాపిడో ఆంధ్రప్రదేశ్లో సౌకర్యవంతమైన, సరసమైన, అందుబాటులో ఉండే ప్రథమ తుది మైల రవాణా కోసం వినియోగదారుల ఆదరణ పొందుతున్న ప్రముఖ ప్లాట్‌ఫారమ్ తన స్థానాన్ని మరింత బలపరిచింది.

## ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు పట్టణంలో ఆయన అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి కాలనీలో ఎమ్మెల్యే కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో అభిమానులు, పార్టీ నాయకులు రక్తదానం చేశారు. చైర్మన్ డి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో చెట్లు నాటే కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు సహాయ సహకారాలు అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా హైదరాబాదులో కొమరం భీం ఆదివాసి భవన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ మెయిన్ గేట్ దగ్గర మంగళవారం వైభవంగా జన్మదిన వేడుకలు అఖిలభారత నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎన్.బి.కె ఫ్యాన్స్ కన్వీనర్లు హిందూపురం నంబూరి సతీష్, జివిల్ శ్రీధర్, బి బిజి తిలక్, ఏపీ, తెలంగాణ ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున నందమూరి అభిమాన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకోవాలని, దీంతో తల్లితో పాటు బిడ్డ ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని పర్యవేక్షణలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ పావని మాట్లాడుతూ రక్తంలో హిమోగ్లోబిన్ 12 శాతం తగ్గకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గర్భవతులు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ మాట్లాడుతూ కిల్కారి మొబైల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం, స్టాప్ నర్సులు, ఎల్టి ఫార్మసీ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రావెల్ పనులు



**వజ్రకరూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాబాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రావెల్ పనులు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేషులు తెలిపారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత పై గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని, పాఠశాల తరపున ఆయనకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు హెచ్ ఎం బి వెంకటేషులు తెలిపారు. రెండు రోజుల క్రితం దాదాపు 22 ట్రాక్టర్ల ఎర్ర మట్టిని పాఠశాల ఆవరణంలో వేయించినట్లు తెలిపారు. రెండో రోజు జెసిబి తో చదును చేయించి పాఠశాల ఆవరణాన్ని ఆకర్షణీయంగా తీర్చి దిద్దిన సర్పంచ్ మల్లెల జగదీష్ తన వంతు బాధ్యత నిర్వర్తించినట్లు కొనియాడారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు అవకాశం ఉంటుందని, పాఠశాల అభివృద్ధిపై గ్రామస్తులు తమ వంతు బాధ్యత వహించాలని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా కిశోర వికాసం ముగింపు వేడుకలు



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు జరగకుండా గ్రామస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో కిశోరి వికాసం వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించగా సర్పంచ్ మోనాలిసా ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం కిశోరి బాలికలకు బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన కల్పించారు. వేసవి శిబిరాల ద్వారా నిర్దేశిత అంశాలపై బాలికలకు అవగాహన కల్పించడమే కిశోరి వికాసం ప్రధానోద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు జె. పద్మావతి, హెచ్. పద్మ, ఏ పి ఎం లలిత, ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, ఏఎన్ఎం సుకన్య, సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు పార్వతి, నాగేశ్వరి, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, యానిమేటర్స్, కిశోరి బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

## ముగిసిన కిశోర వికాసం సమ్మర్ క్యాంపెయిన్

**పాల్గొన్న అధికారులు, నాయకులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ మంగళవారం ముగిసాయి. కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప స్థానిక పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ సాలిబాయి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఐసిడిసి సూపర్వైజర్ సురేఖ, మహిళా పోలీసులు వహీదా, భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామలలో కిషోరి బాలికల సాధికారత కొరకు రూపొందించబడిందని, విద్య ప్రాముఖ్యత, ఋతుస్రావ ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఉన్నత విద్య మరియు కెరీర్ మార్గదర్శనం, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రబావాలు, సైబర్ భద్రత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం మరియు నిర్ణయాధికారం, లింగ వివక్ష, పునరుత్పత్తి ఆరోగ్యం, శారీరక వ్యాయామం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడి లేక సచివాలయ కేంద్ర పరిధిలో షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం నిర్దేశిత బోధన ఆయా అంశాల మీద సంబంధిత రిసోర్స్ పర్సన్ ద్వారా అవగాహన తరగతులు నిర్వహించామన్నారు. కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ను మే 2వ తేది నుండి జూన్ 10వ తేదీ వరకు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమవ్వండి - ఎమ్మెల్యే



**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రజలతో సన్నిహితంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సమర్థవంతంగా పని చేయాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం డీలర్లకు ఫీల్డ్ అసిస్టెంట్ నాయకులకు సూచించారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అద్యక్షతన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్ లు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఫీల్డ్ అసిస్టెంట్ డీలర్లు ప్రజలకు మరింత దగ్గర కావలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో టీడీపీ విజయకేతనం ఎగిరేలా ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో అర్హులైన టిడిపి కార్యకర్తలకు కాకుండా అనర్హులైనా వైసీపీ వారికి పనులు కల్పిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు కొందరి పై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇలాంటి తప్పులు మరో సారి చేస్తే చర్యలు తీసుకుంటున్నట్లు హెచ్చరించారు. అదే విధంగా పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రమాణ స్వీకారం చేసి ఎడాది పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 12వ తేది గుంతకల్లు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కూటమి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బర్ధివలి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, నాయకులు ప్రతాప్, మద్దిలేటి, రాజా, రామకృష్ణ తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలతో బాలికల భవిష్యత్తు అంధకారం

**ఉరవకొండలో ఘనంగా కిశోరి వికాసం ముగింపు వేడుకలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాలికలకు వారి తల్లిదండ్రులు నిర్దేశిత వయస్సు 18ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లిళ్లు చేయాలని, లేదంటే అమ్మాయిలు చదువుకు దూరమై వారి భవిష్యత్తు అంధకారమవుతుందని ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో కిశోరి వికాసం వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ వేసవి సెలవుల్లో కిశోరి బాలికల్లో సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్న గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా చివరి రోజు బాల్య వివాహంతో అనర్థాలు, నిర్మూలన అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. బాలికలలో నాయకత్వ, సాధికారత, శారీరక వ్యాయామాలు, క్రీడలు, పాటలు తదితర నిర్దేశిత అంశాలపై బాలికలకు విస్తృత అవగాహన కల్పించారు. తొలుత సిడిపిఓ బి.ఎన్ శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి కిశోరి వికాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ఎల్లమ్మ, వెలుగు ఏపిఎం శివయ్య, నాయక్, సూపర్వైజర్లు ఉమారాణి, విజయ కుమారి, రాజమ్మ, రబియా, తిరుపాల్ బాయ్, అంగన్వాడి టీచర్లు, కిశోరి బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

## రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌కు ఫర్టిలైజర్ సంఘం ఘన సన్మానం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం ఫర్టిలైజర్స్ షాప్స్ సంఘం తరపున రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎన్నికైన చాంద్ భాషా కు సన్మానించారు. ఫర్టిలైజర్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉంటూ మరియు లైన్స్ క్లబ్ మండల అధ్యక్షులుగా కొనసాగుతూ అలాగే తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిగా ఉంటూ అంచల అంచెలుగా ఎదుగుతూ తనకంటూ ఒక స్థానం ఏర్పరుచుకున్నాడు. ప్రజల్లో చాంద్ భాషా ప్రతి ఒక్కరికి సాయ సహకారాలు అందిస్తూ నేనుంటా అంటూ ముందుకు వస్తున్నా మానవతా మూర్తి చాంద్ బాషా అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు మహేష్ గుప్తా, తుకారం శరత్ చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, అరుణాచలం, ఖాయం నవీన్ రెడ్డి, శంకర్ తదితరులు అందరు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టిన రోజు వేడుకలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దొడ్డి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి టీడీపీ నాయకులు గోవర్ధన్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలో మండల కన్వీనర్ బర్ధివలి అద్యక్షతన గోవర్ధన్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా టిడిపి నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, సూర్యనారాయణ, నారాయణ స్వామి, సుధాకర్ యాధవ్, ఫిల్డ్ అసిస్టెంట్ లు రామాంజీ, నరశింహులు, మాజీ సర్పంచ్ వైకుంఠ, డీలర్ రమేష్, రాజు, నరేంద్రతో తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన, బాలల రక్షణపై అవగాహన సదస్సు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి ఆదేశాల మేరకు మంగళవారం డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి సత్యనారాయణపేట మారుతీ నగర్ అంగన్వాడి సెంటర్ నందు సూపర్వైజర్ శ్రీదేవి, పుష్పావతి, మహిళా పోలీస్ అంగన్వాడీ టీచర్స్ భారతి, వివో లీడర్స్ కిషోర్ బాలికలు సమక్షంలో బాల్యవివాహాల నిర్మూలన, బాలల రక్షణ అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా డి సి పి యు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి మాట్లాడుతూ కిషోర్ బాలికలకు బాల్య వివాహాల నిర్మూలన మరియు బాలల రక్షణ మరియు సాధికారత అనే అంశాల పై అవగాహన సదస్సు ఈనెల రెండవ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిశోర బాలికలకు బాలికల మనోవికాసానికి సంబంధించిన పలు అంశాలపై సచివాలయము మరియు అంగన్వాడీ సెంటర్స్ నందు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. వార్డ్ కౌన్సిలర్ మాణిక్యమ్మ మరియు మహిళా పోలీస్ భారతి మాట్లాడుతూ కిశోరే వికాసంలో భాగంగా చివరి రోజు అయినా ఈ రోజు అమ్మాయిల వస్త్రధారణ మరియు జాగ్రత్తలు ప్రేమ పేరుతో మోసపోవడం లాంటి విషయాలలో జాగ్రత్తగా ఉండాలి అని ఇంకా బాల్యవివాహాలు నిర్మూలనకు అందరు కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి, సూపర్వైజర్ శ్రీదేవి, పుష్పవతి, సత్యనారాయణ పేట మాణిక్యమ్మ, వార్డ్ కౌన్సిలర్ మహిళా పోలీస్ భారతి, ఏఎన్ఎం భారతి, అంగన్వాడి టీచర్స్ ఆదిలక్ష్మి, మారుతి ప్రసన్న, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే స్ఫూర్తితో నిరుపేదలకు చీరలు పంపిణీ



హిందూపురం మేజర్ న్యూస్:- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి నాయకులు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్ సౌజన్యంతో500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలని నగర్ ,ఇందిరానగర్ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఉన్న సేవ స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలన్న ఉద్దేశంతో 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని ఆనంద్ కుమార్ తెలిపారు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయానికి అనుగుణంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఓ ప్రక్క సినిమా రంగంలో మరో ప్రక్క రాజకీయ రంగంలో రాణిస్తూ సమాజానికి ఎంతగానో దోహద పడుతున్నారని పేర్కొన్నారు. ఆయన నేర్పిన సామాజిక స్ఫూర్తితో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడానికి తన వంతు కృషి చేస్తానని ఆనంద్ కుమార్ తెలిపారు, అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య ,బాలాజీ, ఆధ్వర్యంలో కౌన్సిలర్ రాఘవేంద్ర, సీనియర్ నాయకుడు గ్రీన్ పార్క్ నాగరాజ్, నాయకులు మంగేష్, సుమో సీనా, జనసేన పార్టీ నాయకుడు నిమ్మకాయల రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు...

### - సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హెచ్ ఎల్ సి కాలనీలోని శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో మంగళవారం సాయంత్రం ఐదున్నర గంటలకు చెరుకు గడ్డలతో శ్రీ లలితా సహస్రనామ స్తోత్రాలు నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు విజయకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ గావించారు.

## మాతృ , శిశు మరణాల నివారణే ధ్యేయం

### - డియంహెచ్ఓ ఈబి దేవి



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం లోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన మాతృ మరణాలు ,శిశు మరణాలు పై సమీక్ష సమావేశం జరిగినది. రెండు మాతృ మరణాలు , ఆరు శిశు మరణాలు గురించి నిపుణులైన వైద్య సిబ్బంది తో కూడిన కమిటీ ద్వారా విచారణ జరిగినది ఈ సందర్భము గా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ చాలా సమావేశా లలో మాతృ మరణాలు , శిశు మరణాలు జరగకుండా వైద్యశాఖ సిబ్బంది అన్ని అనుబంధ శాఖల సహకారంతో నివారించాలని ఆదేశిస్తున్నప్పటికీ ఇంకా అక్కడక్కడ మాతృ మరణాలు శిశుమరణాలు ఇప్పటికీ జరగడం చోచనీయమని ,ఇప్పటికైనా వైద్య సిబ్బంది వీటి నివారణ కోసం అన్ని అనుబంధ శాఖలతో సమన్వయం చేసుకొని పనిచేయాలని అలాగే గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్ , ఎస్ నిషార్ బేగం గైనకాలజిస్ట్ , డాక్టర్ నవీన్ హెచ్ ఓడి, డాక్టర్ శంకర్ నాయక్ పీడియాట్రిషన్ , పిహెచ్సి యుపిఎస్సి స్టాఫ్ డిఐఓ స్టాఫ్ డిఎస్ వి రాజు, ప్రమీల ఎస్టర్ సి హెచ్ఓ లు శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్ఈ ఓ ,రిప్రజెంటేటివ్ డాక్టర్స్ ఆర్డిటి బత్తలపల్లి సెయింట్ జాన్స్ హాస్పిటల్ బెంగళూరు వారు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని బడి బస్సులపై చర్యలు తీసుకోవాలి

### - ఆర్టీవో కార్యాలయంలో పిడిఎస్‌యు నాయకులు వినతి



హిందూపురం మేజర్ న్యూస్: - ఫిట్నెస్ లేకుండా నడుపుతున్న పాఠశాల బస్సులపై చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల దగ్గర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో బస్సు ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి,ప్రభుత్వ అనుమతులు, నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు నడుపుతున్న బడి బస్సులను సీజ్ చేయాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు మంగళవారం స్థానిక హిందూపురం ఆర్టీవో కార్యాలయంలో ఏవో ఇనాయతుల్లా కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఫిట్నెస్ లేకుండా బడి బస్సులను నడుపుతున్న విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని బడి బస్సులలో పరిమితికి మించి ఎక్కువమంది విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బడి బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం పట్టణ నాయకులు రాజు, నాగేంద్ర, అనుదీప్, నరసింహమూర్తి, విన్ని ,నాగార్జున పాల్గొన్నారు.

# జగన్ చేయి చాచి నా ప్రాణం అడిగితే ఇచ్చేసేదాన్ని నేను...

### తల్లిని చెల్లిని దూరం చేసుకున్నప్పుడే మీరు మనుషుల జాబితాలో లేకుండా పోయారు...



పుట్టపర్తి, మేజర్ న్యూస్: తన అన్న జగన్మోహన్ రెడ్డి కోసం 3000 కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేసిన తాను, జగన్ చేయి చాచి అడిగితే తన ప్రాణం కూడా ఇచ్చేసేదాన్ని అని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తిలో జరిగిన సమావేశంలో షర్మిలా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లినప్పుడు అన్న కోరిక మేరకు మూడు వేల కిలోమీటర్ల పైగా పాదయాత్ర చేపట్టానని, బైబై చంద్రబాబు లాంటి కార్యక్రమాలు చేశానన్నారు. వైయస్ రాజశేఖర్ బిడ్డ అయిన తనకు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాల్సిన అవసరం లేదు.. రాదు అన్నారు. ఏ బిజెపి పార్టీని రాజశేఖర్ రెడ్డి వ్యతిరేకించారో అలాంటి పార్టీకి జగన్ మోహన్ రెడ్డి మద్దతు ఇచ్చారని, రాజశేఖర్ రెడ్డి వ్యతిరేకించిన పార్టీకి మద్దతు ఇవ్వడమే కాకుండా దత్తపుత్రుడిగా మారాడన్నారు. ఐదు సంవత్సరాలు బిజెపి ప్రవేశపెట్టిన ప్రతిబిల్లుకు జగన్మోహన్ రెడ్డి మద్దతు ఇచ్చారన్నారు. నా భర్తను, బిడ్డలను కాదని అన్న అడిగాడని 3500 కిలోమీటర్ల పాదయాత్ర చేశానని, రక్తసంబంధం కోసం ఏ కార్యక్రమం చేయమంటే ఆ కార్యక్రమం చేశానన్నారు. ఏ రోజైతే మీరు తల్లిని, చెల్లిని దూరం చేసుకున్నారో ఆరోజు మీరు మనుషుల జాబితాలో లేకుండా పోయారన్నారు. ఈరోజు అయితే విజయమ్మను పార్టీ నుంచి వెళ్లగొట్టారో ఆ రోజే మీ పార్టీకి పతనం ప్రారంభమైందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన చర్యల కోసం ఇక్కడికి రావడం జరిగిందని వైయస్ షర్మిల పేర్కొన్నారు. అమరావతి ప్రాంత మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో క్షమాపణతో పోయేదాన్ని వివాదం వరకు తీసుకువస్తున్నారని షర్మిల పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదు అనే ఒక్క మాట సాక్షి యాజమాన్యం, భారతి అంటే పోయే దాన్ని ఇంతవరకు తెచ్చుకున్నారన్నారు. అనంతరం పిసిసి అధ్యక్షు రాలు షర్మిల జిల్లాకు చెందిన నాయకులు కార్యకర్తలతో అంతర్గత సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు కోటా సత్యం తో పాటు డిసిసి అధ్యక్షులు, నియోజవర్గ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: హిందూపురం శాసనసభ్యులు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, సినీ హీరో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను మంగళవారం బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. బాలయ్య అభిమానులు ఏర్పాటు చేసిన కేకు ఎమ్మెల్యే కందికుంట కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రజా సేవలు తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. అలాగే నటనలోనూ తన ప్రత్యేకత చూపుతూ అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా విరాజిల్లారు. ఆయన మరింతకాలం సినిమాల్లోనూ, రాజకీయాల్లో నూ రాణించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు కేవస్ బహావుద్దీన్, మధు, బాబయ్య, రామకృష్ణారెడ్డి, శేషు అభిమానులు పాల్గొన్న న్నారు.

# మహిళలను కించపరిచే వ్యాఖ్యలు సరికాదు : ఎమ్మెల్యే



పుట్టపర్తి. మేజర్ న్యూస్:అమరావతి రాజధాని మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర వైసిపి నేతలకు సూచించారు. ప్రతి ఇంట్లో మహిళను ఏ విధంగా గౌరవిస్తామో అదే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను తమ ఇంటి ఆడ బిడ్డలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమరావతి మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి పత్రిక, టీవీ చానల్ ప్రసారాల్లో కోట్లాది ప్రజలను అవమాన పరిచేలా వ్యాఖ్యలు చేసిన సాక్షి ప్రతినిధులు ,వాటిని ప్రోత్సహించిన సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పుట్టపర్తి మున్సిపాలిటీలో వందలాది మంది మహిళలు ,టీడీపీ అనుబంధ సంఘాల మహిళా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర ర్యాలీ చేస్తున్న మహిళలకు మద్దతు తెలిపారు. హిందూ మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి లో వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. జగన్ సతీమణి భారతి కూడా ఒక మహిళ అదే ప్రాంతంలో నివాసం ఉన్నారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని వైసిపి నేతలకు సూచించారు. మహిళలను ప్రతి ఒకరు గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపైన ,సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పద్మ, అయిషా, భాగ్య, ఆశ, మాబు, ప్రతిభ, సాయి లీల, జ్యోతి, స్నేహలత, లక్ష్మీ కుమారి, రాధమ్మ, బుక్కపట్నం మాజీ సర్పంచ్ యశోదమ్మ, జిల్లా మండలం మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

### వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి

# రైతులను ఆదుకోవడం ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

14 వేల ఎకరాల్లో పంటలు చేసుకున్న రైతులు వ్యవసాయ పరికరాలు డ్రిప్ ఇరిగేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే అందులో సుమారు 12వేల ఎకరాలల్లో డ్రిప్పు ,స్పింకర్లు ను ప్రభుత్వం అందించిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది మంచి ప్రభుత్వమని రైతు సంక్షేమ ప్రభుత్వం అని అభివర్ణించారు. రైతులు ఈ ప్రభుత్వాన్ని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుని ప్రభుత్వం అందించే వ్యవసాయ రాయితీ పథకాలను సద్వినియం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అనంతరం రైతులకు విత్తన వేరుశనక్కాయల బస్తాలను మంత్రి సవితతో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వారి చేతుల మీదుగా ముగ్గురు రైతులకు వేరుశనగ కాయలను కందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు సుబ్బరాయుడు, ఆర్డీవో సువర్ణ, టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి మండల కన్వీనర్ విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి శ్రీరాం నాయక్ మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ బొమ్మయ్య, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య , గోరంట్ల మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్ , జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ, పెడపల్లి సర్పంచ్ మంగ్లీ బాయ్, తెలుగుదేశం నాయకులు సామకోటి ఆదినారాయణ, పుల్లప్ప, ఆకుల కుల్లాయప్ప, రంగప్ప, స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులు , కార్యకర్తలు,రైతులు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

## - డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం బాషా



కూడేరు మేజర్ న్యూస్:కూడేరు మండలం నందు ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా కడదరకుంట గ్రామం నందు చేపట్టినటువంటి పశువుల నీటి తొట్టేల పనులను, అదే విధంగా చోళ సముద్రంలో రైతు ఆదినారాయణ పొలంలో చేపట్టిన ఫారం పాండు పనిని, అదే విధంగా జల్లిపల్లి నందు రైతు కమ్మర పెద్దక్క పొలంలో చేపట్టిన ఫారం పాండ్ పనిని డ్వామా పిడి శ్రీ సలీం భాషా, ఉరవకొండ క్లస్టర్ ఏపీడి విజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎపిఓ శ్రీ పోలేరయ్య, శ్రీ రాజేష్ కుమార్ సాంకేతిక సహాయకులు అనిల్ కుమార్, కోమల సంబంధిత గ్రామపంచాయతీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్లు బాధ్యతల స్వీకరణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సూపరిండెంట్లుగా కేచ్ రజియా, ఎం శంకర్ లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇందులో కేహెచ్ రజియా కడప జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సూపర్డెంట్ గా పని చేస్తూ ఐదేళ్ల తప్పనిసరి బదిలీల్లో అనంతపురం జిల్లా కార్యాలయానికి బదిలీ అయ్యారు. మరో సూపర్డెంట్ ఏం శంకర్ అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో పనిచేస్తూ... రిక్వెస్ట్ బదిలీల్లో భాగంగా అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయానికి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా పలు సెక్షన్ల ఉద్యోగులు, సిబ్బంది సూపరిండెంట్లను పరిచయం చేసుకొని... స్వాగతం పలికారు.

# వైయస్ భారతి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలి..

## - అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళీధర్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అమరావతి మహిళల పట్ల అసభ్యంగా వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజును, ఎడిటర్ శ్రీనివాసరావును వెనకేసుకొస్తున్న వైయస్ భారతి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మైదుకూరు నియోజకవర్గం పరిశీలకులు, అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్ డిమాండ్ చేశారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అని సాక్షి యాంకర్ నిర్వహించిన డిబేట్లో కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయమన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకం లేకుండా ఇంత నీచంగా వారు వ్యాఖ్యానించే ధైర్యం చేయలేరని అందరికీ తెలుసు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నీచ ప్రచారాలు జరగకుండా ఉండాలంటే ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా తమ నిరసనలు తెలపాలని జెఎల్ కోరారు.

# అతివేగం ప్రయాణం ప్రమాదకరం

## - సీఐ శ్యామా రావు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గమ్యస్థానం కు త్వరగా చేరాలని, అదనపు ఆదాయం పొందాలని ఆలోచన తో అతివేగం, అధికలోడుతో ప్రయాణం ప్రమాదకరమని మంగళవారం మలక వేముల క్రాస్ లో నిర్వహించిన వాహనాల తనిఖీ సంద ర్భంగా వాహనదారులకు సిఐ శ్యామారావు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మలకవేముల క్రాస్ లోని జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టామని, ఈ సందర్భంగా సుమారు 50 వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని, అందులో 11 వాహనాలకు అపరాధ రుసుము విధించినట్లు సిఐ శ్యామారావు తెలిపా రు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల మేరకు పరిమితి లోడు, పరిమిత వేగంతో ప్రయాణాలు చేయాలని వాహనదారులకు సూచించారు. ఏదేని ప్రమాదం సంభవించిన ఇంటిల్లిపాది వీధిన పడాల్సిన పరిస్థితి నెలకొంటుందని, ఆ విషయాన్ని గుర్తించుకొని వాహన దారులు ప్రయాణాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి బడిబాట కార్యక్రమం



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని మంగళ వారి కాలనీలో మంగళవారం ఉదయం అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారి కాలనీ అంగన్వాడి వర్కర్ జమున నేతృత్వంలో కాలనీలో పెద్ద ఎత్తున చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడీలలో చేర్పి వారి మానసిక వ్యక్తిగత వికాసానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారం ఇతర అంశాల గురించి వివరిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# యోగాను మన జీవన విధానంలో భాగం చేసుకోవాలి

## - జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప




అనంతపురం మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ యోగాను వారి వారి దైనందిన జీవన విధానంలో ఒక భాగంగా చేసుకుని నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన జీవితాన్ని గడపడానికి ప్రయత్నం చేయాలని ఉమ్మడి అనంతపురము జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప కోరారు. 21న నిర్వహించనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి. ఆదేశాల మేరకు నగర శివారులో ఉన్న బ్రాహ్మణపల్లి ఎన్సీసీ క్యాంప్ లో మంగళవారం ఉదయం జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. యోగాంధ్ర ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విజన్ స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి, ఆరోగ్యకర దేశాభివృద్ధికి సోపానంగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ క్యాంపెయిన్ ను గత నెల 21 నుండి చేపట్టి ఈ నెల 21 న ముగుస్తుందని, ఇందులో భాగంగా జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి యోగాంధ్ర పై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి. జారీ చేసిన షెడ్యూలు ప్రకారం మంగళవారం ఉదయం బ్రాహ్మణ పల్లిలో ఉన్న 6 ఆంధ్ర గర్ల్స్ ఎన్ సీ సీ బెటాలియన్ కల్నల్ రోడ్రిగ్స్ అనుమతితో, నోడల్ అధికారి డీఎంహెచ్ఓ డా. ఈ. బి. దేవి, యోగా మాస్టర్ల సహకారంతో దాదాపు 350 మంది ఎన్ సీ సీ బాలికలు, ఎన్ సీ సీ ఆర్మీ అధికారులు, మాజీ సైనికులకు యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పి. తిమ్మప్ప అన్నారు. ఎన్ సీ సీ 6 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ కల్నల్ ఎల్.డి. రోడ్రిగ్స్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం, సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎన్ సీ సీ క్యాడెట్స్, మాజీ సైనికుల కోసం తమ క్యాంప్ లో యోగాంధ్ర నిర్వహించడం అభినందనీయమని, ఎన్సీసీ శిక్షణలో యోగాను ప్రోత్సహిస్తామని కల్నల్ అన్నారు. తమ క్యాంపులో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా సైనిక సంక్షేమ అధికారికి, డీఎంహెచ్ఓ లకు కల్నల్ రోడ్రిగ్స్ అభినందనలను తెలిపారు. డీఎంహెచ్ఓ డా. ఈ.బి. దేవి మాట్లాడుతూ స్ట్రెస్ వల్ల యువత ఎక్కువగా సైకోసోమాటిక్ వ్యాధులకు గురవుతున్నారని అందువల్ల ప్రతి రోజూ క్రమం తప్పకుండా యోగా ను సాధన చేసి జీవన శైలి వ్యాధులను దూరం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్రను ప్రతి శాఖ సమన్వయంతో జిల్లా అంతటా నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. అనంతరం, బ్రహ్మకుమారీస్ యోగా మాస్టర్ రఘునాథ్, స్వామి వివేకానంద యోగా కేంద్రం యోగా మాస్టర్ ఎం.రాజశేఖర్ రెడ్డి నిర్వహించిన యోగాంధ్ర ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం కార్యక్రమంలో 350 మంది మాజీ సైనికులు, ఎన్ సీ సీ బాలికల క్యాడెట్స్ , జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, కల్నల్ రోడ్రిగ్స్,డిఎంహెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి, ఎన్ సీ సీ అధికారులు కెప్టెన్ శారద, సంగీత శశికళ, లెఫ్టినెంట్ జైను బేగం, తోట నాగేంద్ర ప్రసాద్, కూడేరు మెడికల్ ఆఫీసర్ డా. ఉషా , సైనిక సంక్షేమం కార్యాలయ సిబ్బంది గిరీష్, బాబా , అనిల్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గంగాధర్, ఆయుష్ శాఖ సిబ్బంది లాల్యా నాయక్, తదితరులు పాల్గొని యోగాసనాలు వేసి యోగాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# సాయిబాబా స్కూల్ విద్యార్థినికి షైనింగ్ స్టార్స్ అవార్డు



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో సాయి బాబా స్కూల్ విద్యార్థిని హాసీబా 2024 -25 వ సంవత్సరం గాను పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇచ్చే షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 20వేల రూపాయల నగదు మెడల్ తో పాటు అప్రిషియేషన్ సర్టిఫికేటు అందు కుంది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సలీం భాషా మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థినికి ఈ అవార్డు రావడం ఎంతో సంతోషం కలిగించిందని స్కూల్లోని విద్యార్థిని విద్యార్థులంతా ఇలాంటి వాటిని ఆదర్శంగా తీసుకుని చదువుల్లో బాగా రాణించాలన్నారు. అవార్డు అందుకున్న విద్యార్థినికి ఉపాధ్యాయ బృందం , సహచరులు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## - హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా నాయకులు కేక్ ను కట్ చేసి అక్కడకు వచ్చిన నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, నాయకులు, నందమూరి అభిమానుల సంఘం నాయకులు, బాలయ్య అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీ



రొళ్ల మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా రొళ్ల మండల పరిధిలో గల హొట్టెబెట్ట సచివా లయ పరిధిలోని రైతు సేవ కేంద్రంలో మంగళవారం రోజు సబ్సిడీ విత్తన వేరుశనగను రైతులకు అందజేసిన రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వి.ఎం, పాండు రంగప్ప,మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మరియు రొళ్ల తెదేపా నాయకులు,దాసిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జీకే ఈరన్న ఆర్టిఎస్ కోఆర్డి నేటర్ రామకృష్ణ కస్టర్ ఇంచార్జ్ భరత్, ఏఈఓ,చంద్రకళ, వ్యవసాయ క్షేత్ర సహాయకులు, కిరణ్ దిల్షాద్, పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు వినతి

తలుపుల, మేజర్ న్యూస్:మండల, జిల్లా వ్యవసాయ శాఖ కమిటీ, స్థానిక సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం తలుపుల ఎంపీడీవో కార్యాలయం నందు ధర్నా చేపట్టారు.గత 5 వారాల నుంచి ఉపాధి కూలీలకు ఉపాధి పనికి వెళ్లిన ఇంతవరకు తమ అకౌంట్లో అమౌంట్ జమ కాలేదన్నారు. కూలీలకు పని దినాలు పెంచాలని స్థానిక ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. పెండింగ్ వేతనాలు నువ్వు వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్ వి రమణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు హసన్, వ్యవసాయ కార్మిక సంఘం వెంకటనారాయణ పాల్గొన్నారు.



# చెరువుల మరమ్మతు పనులు వేగవంతం చేయండి..

-అవసరమైన పనులకు వెంటనే అంచనాలు సిద్ధం చేయండి..
-జలవనరుల శాఖ అధికారులకు
ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం..



**రామగిరి మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జలవనరుల శాఖ అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం మరియు ధర్మవరం డివిజన్లకు సంబంధించిన జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రపంచబ్యాంక్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ కోసం అంచనాలు తయారు చేయడం వంటి వాటి గురించి చర్చించారు. ఈ సందర్భంగా చెరువుల పరిస్థితి గురించి అధికారులు ఎమ్మెల్యే సునీతకు వివరించారు. పేరూరు ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో మంజూరైన 22కోట్ల జైకా నిధుల వినియోగం, వివరాలు, బ్యాలెన్స్ 6కోట్ల నిధుల వినియోగం గురించి కూడా చర్చించారు. పేరూరు ప్రాజెక్ట్ గేట్ల మరమ్మత్తులకోసం మంజూరైన 1.21 కోట్ల నిధులు ఎంతవరకు వినియోగించారని ఆరా తీశారు. రామగిరి, కనగానపల్లి, రాప్తాడు మండలాలలో ప్రవహించే పండమేరు వాగుపై నెమలివరం దగ్గర మరియు అవసరం ఉన్నచోట చెక్ డ్యాం లు నిర్మాణం గురించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నడిమి వంక పరిధిలో రక్షణ గోడ నిర్మాణం గురించి చర్చించారు. రాప్తాడు నియోజకవర్గంలోని 32 చిన్న నీటిపారుదల చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ కోసం ఆర్.ఆర్.ఆర్. స్కీమ్ కింద 19 కోట్లతో ఎస్టిమేట్స్ పంపామని అధికారులు వివరించారు. 7.50 కోట్ల నిధులనుంచి మంజూరైన గొందిరెడ్డిపల్లి , బొమ్మేపర్తి, కందుకూరు, మదిగుబ్బ , బి యాలేరు చెరువుల మరమ్మతులు గురించి చర్చించారు. వర్షాకాలం నేపథ్యంలో చెరువుల పటిష్టత గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. అవసరమైన వాటికి అంచనాలు సిద్ధం చేస్తే.. సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు చేపట్టేలా చేస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# పొగాకు ఉత్పత్తులపై అసత్య ప్రకటనలను బహిర్గతం చేయాలి

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పొగాకు ఆకర్షణ వెనక ఉన్న నిజాన్ని బహిర్గతం చేయాలని పొగాకులో ఉండే నికోటిన్ ఉత్పత్తులపై పరిశ్రమల యొక్క అసత్య ప్రకటన బహిర్గతం చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోవైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ధర్మవరం కొత్తపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు పదార్థాల వాడడం నిషిద్ధం మీద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటాము అని, ఇందులో భాగంగా పొగాకు వ్యతిరేక దినోత్సవం మాసోత్సవాలు సందర్భంగా పొగ త్రాగటం, పొగాకు నమలడం, వలన కలిగే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలపై ప్రజలలో అవగాహన ప్రజలకు కల్పించడం జరిగిందన్నారు. తరువాత రైల్వే స్టేషన్ దగ్గర ఆటో డ్రైవర్లకు పొగాకు వాడడం వల్ల వచ్చే నష్టాలు గురించి అలాగే టిటిసి సెంటర్ (టొబాకో సిజేషన్ సెంటర్) గురించి తెలియజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిపి సామాజిక కార్యకర్త శమంతకమణి, ఎంపి హెచ్ ఎ మోహన్ కుమార్, సిఓ మారుతికుమార్, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర క్రీడా మైదానం పరిశీలించిన జేసీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో ఈ నెల 11వ తేదీ బుధవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ధర్మవరం చేరుకొని, ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్న వాటిని వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగాంతర కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు తరలి వచ్చే విధంగా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏర్పాట్ల పనితీరుపై మాట్లాడుతూ మంగళవారం రాత్రిలోపే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని వసతులు ఉండే విధంగా శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ చేతన్, మంత్రి సత్య కుమార్ యాదవ్, వివిధ ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని, ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. తాగునీటి వసతి, మెడికల్ ఏర్పాటు, అన్ని వసతులు సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తహసిల్దార్ నటరాజ్, ఎంపీడీవో సాయి మనోహర్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** హిందూపురం శాసనసభ్యులు సినీ నటులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను గోరంట్ల ఎన్ బి కే అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన 65వ పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమానులు, మల్లికార్జున గౌడ్, శెట్టి కృష్ణమూర్తి, హరి(ఎన్ బి కే), ఎస్వి నారాయణ, మని శేఖర్ రెడ్డి, టీ స్టాల్ రమణ, త్యాగరాజు, ఆదినారాయణ చౌదరి, మోహన్ బాబు, సుభహాన్, తిప్పరాజుపల్లి రాజు, ఈశ్వర, మాజీ డీలర్ శ్రీనివాసులు, ఎల్ ఎన్ నారాయణ స్వామి, రమేష్, రెడ్డిచెరువు కట్ట రాజు మరియు తదితరులు.

## ఊరూరా అంగన్వాడీ పిలుస్తోంది



**గోరంట్ల, మేజర్ న్యూస్:** గోరంట్ల మండలంలోని ఊరూ రా అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం కొనసాగుతోంది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి మొదలైన కార్యక్రమం ఊరూరా, వీధి వీధిలోనూ కొనసాగుతోంది. ఐసీడీఎస్ సూపర్ వైజర్ కొండసాని రజిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. ఇందులో భాగంగా బూదిలి, పాలసముద్రం సెక్టార్లలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. అంగన్వాడీ చిన్నారులు, తల్లులు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో లభించే సేవల గురించి వివరించారు.

## ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ 65 వ జన్మదిన వేడుకలను బాలయ్య అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం సిద్ధయ్య గుట్ట లోని నరసింహస్వామి ఆలయంలో బాలయ్య పేరుతో పూజలు నిర్వహించి అనంతరం కేకట్ చేసి బాలయ్య జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య అభిమానులు పాల్గొన్నారు.

## పత్రికా కార్యాలయం పై దాడులు మంచిది కాదు.



**తాడిమర్రి ,మేజర్ న్యూస్** రాష్ట్రంలోని సాక్షి కార్యాలయం దాడులు చేసి భయంకర పరిస్థితులను సృష్టించడం మంచి పద్ధతి కాదని పత్రిక విలేకరులు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులు ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు పత్రికా స్వేచ్ఛకు భంగం వాటి రాకుండా గవర్నర్ చర్యలు తీసుకోవాలని విలేకరుల కోరారు మనోభావాలను భంగపరిచి ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చు కానీ ఇలాంటి భౌతిక దాడులు చేయడం సహించరాని విషయం అన్నారు ఈ సంఘటనపై గవర్నర్ స్పందించి కేసు నమోదు చేయించాలని సంఘటనకు కారకులు అయిన వారిని అరెస్ట్ చేయాలని విలేకరులు వినతిపత్రంలో కోరారు ఈ కార్యక్రమంలో సాక్షి విలేఖరి వీరనారప్ప ,అక్షర రిపోర్టర్.వి నాగరాజు, సూర్య విలేకరి బద్రి ,సుమన్ టీవీ విలేకరి అనంతరెడ్డి పాల్గొన్నారు

## 'సాక్షి' కార్యాలయాలపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ఉద్దేశ పూర్వకంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో సాక్షి మీడియా గ్రూపు కార్యాలయాలపై దాడులకు పాల్పడిన అధికార టీడీపీ నాయకులు, కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే బత్తల పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం బత్తలపల్లి ఎస్ఐ సోదుశేఖరు కు ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి మదనాపు రామాంజనేయులు, దర్మవరం డివిజన్ ప్రధాన కార్యదర్శి జాంపుల అజయ్ చౌదరి, మండల అధ్యక్షులు మదనాపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని జర్నలిస్టులు కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఆయనపై తదుపరి చర్యలను నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సాకే శ్రీనివాసులు, కప్పుల హరికృష్ణ, కృపాకర్, రాజశేఖర్, వెంకటచౌదరి, వన్నూరప్పలతో పాటు పలువురు జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు.

## ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్ర దాత రేపాకుల రమేష్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నేత్రదానముతో ఇద్దరి జీవితాల్లో వెలుగు నిందిన నేత్రదాకా రేపాకుల రమేష్ అని యువర్స్ ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు వై కే శ్రీనివాసులు, సభ్యులు పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని మార్కెట్ వీధికి చెందిన రేపాకుల రమేష్ మంగళవారం ఉదయం మరణించగా యువర్స్ ఫౌండేషన్ వారు ఆ కుటుంబ సభ్యులకు నేత్ర దానం పై అవగాహన కల్పించి కుటుంబ సభ్యుల సహకారంతో యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిప్యూటీ కులాయప్ప, టెక్నీషియన్ రాఘవేంద్ర భాస్కర్ రెడ్డి రఘువీర నేత్రాలను సేకరించడం జరిగిందని తెలిపారు. నేత్ర దానానికి సహకరించిన కుమార్తెలు శృతి, శ్రీరక్ష కు యువర్ ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, జయరాం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విత్తన వేరుశనగను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే



**రామగిరి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నేడు విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమంలో మన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొంటారు అని టిడిపి పాలకవర్గాలు తెలిపారు. అలాగే పాపిరెడ్డిపల్లి గ్రామంలోకి 60లక్షల నిధులతో నిర్మించిన ఒక కిలోమీటర్ తారు రోడ్డు ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత చెన్నేకొత్తపల్లి మండలం, బసంపల్లి గ్రామంలో 40లక్షల నిధులతో నిర్మించిన సి.సి రోడ్డు ను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటారు... పై అన్ని కార్యక్రమాలలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొనాలని కోరుచున్నాము అని టిడిపి నాయకులు కోరారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురం లోని రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య చేసిన నిందితులను పోలీసులు చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కదిరి డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత, గిరిజనులపై హత్యలు లైంగిక దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళిత, గిరిజనులకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. దళిత గిరిజనులపై హత్యలకు, దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# వేరుశనగ విత్తన కాయలు పంపిణీ



కదిరి, మేజర్ న్యూస్ : నంబులపూలకుంట మండల కేంద్రంలోని స్థానిక రైతు సేవా కేంద్రం లో మంగళవారం వేరుశనగ విత్తన కాయలు పంపిణీ కార్యక్రమం వ్యవసాయ అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, సర్పంచ్ అంజినమ్మ హాజరు కాగా, మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విత్తన కాయలు పంపిణీ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు విత్తన కాయలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు ఈ సబ్సిడీ కాయలు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడి పొందాలని తెలిపారు. ఇప్పటి వరకు 1500 క్వింటాళ్లు నమోదు చేసుకున్నారు. మిగిలిన 1000 క్వింటాళ్ళు, ఇంకా నమోదు చేసుకొని రైతులు 2 రోజుల్లో సమీప రైతు సేవా కేంద్రం లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, కూటమి నాయకులు మౌలా, హిందూపూర్ పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి దండోరా రెడ్డప్ప, సురేందర్ రెడ్డి, కృష్ణ రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది యుగంధర్, ధనలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

# లేపాక్షిలో ఘనంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



లేపాక్షి,మేజర్ న్యూస్: మండల కేంద్రంలో హిందూపురం శాసనసభ్యులు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మండల అధ్యక్షుడు అభిలాష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. హిందూపురం శాసనసభ్యులు గా ఉండడం స్థానిక ప్రజలు అదృష్టం అని, బసవరామ తారకం క్యాన్సర్ ఆసుపత్రిని ప్రపంచం గర్వించదగ్గ స్థాయికి బాలకృష్ణ తీసుకువెళ్లారని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాలలో తిరుగులేని ప్రజాదరణతో నిండు నూరేళ్లు ఆనంద, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ వేరుశనగ పంపిణీ

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని కళ్ళు మరి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గ్రామ సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో రైతు లుకు సబ్సిడీ వేరుశనగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు వేరుశనగ ను అందిస్తోందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకాలంలో రైతు సేవ కేంద్రం వద్ద వేరుశనగ కావాల్సిన రైతులు తమ పేర్లను రైతు సేవ కేంద్రం అధికారుల వద్ద నమోదు చేయించాలని గ్రామపంచాయతీ రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి కల్లుమర్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# కిశోర వికాస్ వేసవి సెలవుల ముగింపు : సీడీపీఓ



కదిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో బాల్య వివాహాలను అరికట్టడానికి, బాలికల అభివృద్ధి కోసం కిశోరి వికాస సెలవుల కార్యక్రమాన్ని నెల రోజుల పాటు నిర్వహించి, మంగళవారంతో ముగింపు కార్యక్రమం చేపట్టినట్లు కదిరి ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సీడీపీఓ మాట్లాడుతూ కిశోరి వికాస్ వేసవి సెలవుల్లో బాలికలకు విద్య ప్రాధాన్యత, ఆహారం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పునరుత్పత్తి ఆరోగ్యం, బాల్య వివాహాల దుష్పరిణామాలు, బాలల హక్కులు, రక్షణ, ఫోక్స్ చట్టం, మంచి, చెడు స్పర్శ, రక్తహీనత, నివారణ చర్యల కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, పొదుపు, ఆర్థిక నిర్వహణ, బాలికలలో నాయకత్వం, సాధికారత, శారీరక వ్యాయామం, క్రీడల ప్రాముఖ్యత తదితర వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కదిరి సీడీపీఓ పరిధి లో ఈ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టి బాలకలకు ప్రాధాన్య త క్రమంగా వివరించి తెలియజేయడంతో విజయవంతమైనట్లు సీడీపీఓ తెలిపారు. కార్యక్రమంలో డీసీపీఓ మహేష్ , ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మమత, లక్ష్మి, మహిళా సంరక్షణ, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, రెడ్స్ సంస్థ ఎల్లప్ప, మెహతాజ్ పాల్గొన్నారు.

# కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు కృతజ్ఞతలు

**– ఉపాధ్యాయులు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు**



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యా రంగం అభివృద్ధి పట్ల, విద్యార్థుల శ్రేయస్సు కోసం, పేద ప్రజలకు విద్యను అందించడంలో భాగంగా, ప్రభుత్వం విద్యా రంగంలో సమూల మార్పులు చేసి తన నిబద్ధతను చాటుకుంది. అందులో భాగంగా పాఠశాలల పునర్వ్యస్థీకరణ లో భాగంగా కదిరి మున్సిపాలిటీ లో నాలుగు యుపి స్కూళ్లను హైస్కూలుగా అప్ గ్రేడ్ చేసి వాటికి ప్రధానోపాధ్యాయుల పోస్టులతో పాటు వివిధ సబ్జెక్టుల పోస్టులను మంజూరు చేయడం జరిగింది. ప్రాథమిక విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసి ప్రతి పాఠశాలకు పిఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయగా ,మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రావడంలో సహాయ సహకారాలు అందించిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ను మంగళవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు మున్సిపల్ ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యతనిచ్చి పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేసి పేద ప్రజలకు విద్యను అందించడం లో తన నిబద్ధతను చాటుకుందని, కదిరి మున్సిపాలి టీలో పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించ డంలో తన వంతు సహకారం అందిస్తానని ,విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం తల్లికి వందనం , ఎస్ఆర్కే విద్యార్థి మిత్ర , విద్యా ర్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడానికి ఈ విద్యా సంవత్సరం నుండి సన్న బియ్యాన్ని కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చిన్న కృష్ణ, ఓబుల్ రెడ్డి, ఎమ్మెల్యే కందికుంటకు పూలమాలలు వేసి దృశ్యాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, వరప్రసాద్ రాజు,వెంకటరమణారెడ్డి రామకృష్ణారెడ్డి, మున్సిపల్ ఉపాధ్యాయులు మధుసూదన్, భార్గవ్, మైనుద్దీన్ ,రెడ్డి రాజేష్.జనార్ధన్,సోమశేఖర్, మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు డి శ్రీనివాసులు ,మల్లికార్జున, బ్రహ్మేంద్ర, సంతోష్ కుమార్, రమణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తన వేరుశనగ కాయల పంపిణీ



అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలో ని 11 గ్రామసచివాలయం పరిధిలోని రైతు సేవా కేంద్రం లో మంగళవారం రైతులకు మండల టీడీపీ నాయకులు విత్తన వేరుశనగ బస్తాలను పంపిణీ చేసారు. మండలంలోని అగళి, హుళ్లేకేరా దేవరహళ్లి నరసంభూది లో జడ్పిటిసి ఉమేష్, తెలుగు యువత ఉపాధ్యక్షులు కేంచుయాదవ్, ఎ ఓ శేఖర్ నాయక్, ఇనగలూరు రైతు సేవా కేంద్రంలో మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి, మాజీ ఎంపీపీ నరసింహప్ప చేతుల మీదుగా రైతులకు విత్తన వేరుశనగ పంపిణీ చేసారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 40 శాతం సబ్సిడీతో విత్తన వేరుశన కాయలను పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి ఉమేష్ రైతులకు తెలియజేసారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మాట్లాడుతూ మండలానికి సుమారు 1000 క్వింటాళు కే– 6రకం విత్తనవేరుశనగ స్టాక్ వచ్చిందని, 3000 క్వింటాళ్ల విత్తన వేరుశనగ మండలానికి అలాట్మెంట్ వేశామని, ఈరోజు కే6 రకం ఒక బస్తా 30 కేజీల ధర 16 74 రూపాయలతో విత్తన వేరుశనగ కాయలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కోడిపల్లి, రావుడి, హెచ్డీహళ్లి, నరసాంబోది పంచాయతీలలో స్టాక్ అయిపో యిందని నేడో రేపో స్టాక్ ఇంకను రావాల్సి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి జయప్ప, రాజన్న,కమ్మరి శివన్న,బీసీ సెల్ నాయకుడు తిప్పే స్వామి, వ్యవసాయ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన కిశోర వికాసం కార్యక్రమం



తలుపుల, మేజర్ న్యూస్: 14 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కిశోరి బాలికలకు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని స్థానిక ఎంపీడీవో నసీమా పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి సెలవులు విడిదిగా కిశోరి వికాసం ముగింపు కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, సూపర్వైజర్లు మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాల్య వివాహాలను నివారణ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో 12 అంశాల గురించి పూర్తిగా వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వై జర్లు దీప, అలివేలమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు నిరసన ర్యాలీ.. సిఐకి వినతి

కదిరి టౌన్, మేజర్ న్యూస్: అమరావతి మహిళలను వైశ్యులు గా సాక్షి టీవీ ఛానల్ లో పేర్కొనడంపై మంగళవారం కదిరిలో మహిళలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు గాలి నిర్వహించారు. మహిళలను కించపరిచేలా వ్యవహరించిన సాక్షి మీడియాను బ్యాన్ చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. అనంతరం పట్టణ సీఐ డివి నారాయణ రెడ్డికి ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాళ్లతో పాటు పాటు మహిళలు పాల్గొన్నారు.



# వ్యవసాయ గోడౌన్‌ను పరిశీలించిన మంత్రి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పంపిణీకి సిద్ధంగా ఉన్న వేరుశనగ కాయలు నిల్వ ఉంచిన వ్యవసాయ గోడౌను మంత్రి సవితమ్మ మంగళవారం పరిశీలించారు. పుట్టపర్తి మండల పరిధిలోని ఎడపల్లి గ్రామంలో వేరుశనగ విత్తన కాయలు పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పెడపల్లి సహకార సంఘం వ్యవసాయ గోడౌన్లో నిలువ ఉంచిన వేరుశనగ కాయలను మంత్రి, ఎమ్మెల్యే, పరిశీలించారు. కొంతమంది రైతులు నాణ్యత విషయంలో వ్యవసాయ అధికారులు, ఆర్డిఓ, చర్యలు తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజీ పడరాదని, గూడెంలో నిల్వంచన వాటిలో తేమశాతం ఎక్కువగా ఉందని రైతులు తెలపగా పరిశీలించి రైతులకు పంపిణీ చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారుల వద్ద పరిశీలించే



యంత్రాలు లేకపోవడంతో మంత్రి మిన్నకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆర్ డి ఓ సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ ఏడి, సుబ్బారావు, మండల వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బుల్లసముద్రం గ్రామంలో రైతులకు ఖరీఫ్ వేరుశనగ విత్తన పంపిణీ

**– సబ్సిడీ కిసాన్ డ్రోన్, వ్యవసాయ టిల్లర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ప్రభుత్వం రాయితీతో వేరుశనగ పంపిణీ కార్యక్రమం చేపట్టామని, ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో సకాలంలో రైతులందరూ నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ రైతులకు సూచించారు. మండల పరిధిలోని బు ళ్ళ సముద్రం గ్రామంలో మంగళవారం నిర్వహించిన సబ్సిడీ వేరుశనగ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. అనంతరం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు సబ్సిడీ వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని వారు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ అవసరాల కోసం నూతనంగా మంజూరు చేసిన కిసాన్ డ్రోన్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు పంటలను పండించాలన్నారు. అందులో భాగంగా తక్కువ సమయంలో పంటకు డ్రోన్ ద్వారా పురుగుమందుల పిచికారి



అదేవిధంగా నానో ఎరువుల పిచికారి సులభతరం అవుతుందన్నారు. అనంతరం తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో వ్యవసాయ పనులు చేపట్టి రైతులకు తక్కువ ఖర్చులతో వ్యవసాయం చేసే విధంగా నూతనంగా పరికరాలను 50 శాతం ప్రభుత్వ రాయితీలో పవర్ టిల్లర్ ను, 80 శాతం ప్రభుత్వ రాయితీ తో కిసాన్ డ్రోన్ లు , వ్యవసాయ పరికరాలు అందచేస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగాన్ని సులభతరం చేసుకుంటూ పంటలు పండిం చాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రైతులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మీనన్, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ , మాజీ సర్పంచ్ జైపాల్, సచివాలయం సిబ్బంది, నాయకులు, పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల టెండర్ల వ్యవహారంలో

# తెలుగు తమ్ముళ్ల మధ్య వర్గ విభేదాలతో ఘర్షణ

**– టెండర్ కాగితాలు లాక్కున్నారని ఆరోపణ – ఏకపక్షంగా టెండర్లు నిర్వహించారని ఆగ్రహం**

పరిగి మేజర్ న్యూస్: గురుకుల పాఠశాలలో టెండర్ల వ్యవహారంలో ఇరు వర్గాల మధ్య మంగళవారం ఘర్షణ చోటుచేసుకుంది ఏకపక్షంగా టెండర్లు నిర్వహించాలని ఒక వర్గం ఆరోపిస్తే నిబంధనలకు ప్రకారమే టెండర్లు వేశామని మరో వర్గం ఆరోపిస్తూ ఘర్షణకు దిగారు. పాఠశాలలో కూడా రాజకీయాల అంటూ ప్రజలు నవ్వుకునే పరిస్థితి పరిగి మండలం కోడిగేనహళ్లి గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే పరిగి మండలం కోడిగేనహళ్లి గురుకుల పాఠశాలలో విద్యా సంవత్సరానికి విద్యార్థులకు అందించవలసిన కూరగాయలు, పాలు, పండ్లు, మాంసం, హెల్త్ కటింగ్అంశాల వారిగా యాజమాన్యం టెండర్లను ఆహ్వానించింది. మంగళవారం పాఠశాలలో టెండర్ల సమర్పించే ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి 4 గంటల వరకు టెండర్ వేయడానికి అవకాశం కల్పించారు. అంతవరకు బానే ఉంది టెండర్ వేయడానికి వచ్చిన వ్యక్తులను ఒక వర్గం బెదిరిస్తూ టెండర్లు వేయకుండా అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు తారా స్థాయికి చేరి ఘర్షణ చోటుచేసుకుంది. మంత్రి వర్గానికి చెందిన నాయకులు టెండర్లను అడ్డుకుంటున్నారని ఎంపీ వర్గానికి చెందిన నాయకులు ఆరోపించారు.ఎంపీ వర్గానికి చెందిన వ్యక్తుల వద్ద టెండర్ల కాగితాలను లాక్కొని టెండర్ వేయకుండా అడ్డుకున్నారని ఘర్షణకు దిగారు. ఇరు వర్గాల మధ్య



వాదోపవాదాలు, తోపులాటలు జరుగుతుండడంతో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మత్యా రాజు ఎస్సై రంగడుకు ఫిర్యాదు చేశారు.పోలీసులు వచ్చే సమయానికి టెండర్ సమయం కూడా అయిపోవడంతో అడ్డుకున్న వారిపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పడంతో ఇరువర్గాలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే గందరగోళ సమయంలో ఒక వ్యక్తి ఐదు టెండర్ కవర్లను బాక్స్ లోకి వేయడం మరో వివాదానికి దారి తీసింది టెండర్లు సమర్పించే విషయంలో సరియైన సూచనలు లేకపోవడంతో ఒకే వ్యక్తి వివిధ వ్యక్తుల పేరుపై ఐదు టెండర్లను బాక్స్ లో వేయవచ్చా అన్నదానిపై గందరగోళం నెలకొంది, నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు నిర్వహించినందుకు వెంటనే రద్దుచేసి తిరిగి నిర్వహించాలని ఎంపీ వర్గం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో కళాశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా బయటి జరిగిన ఘర్షణకు ఎలాంటి సంబంధం లేదని టెండర్ల కార్యక్రమంలో ఏదైనా పొరపాటు జరిగి ఉన్నట్లయితే సి సి ఫుటేజ్ ల ద్వారా పరిశీలించి పై అధికారులకు విషయం నివేదిస్తామని తెలిపారు. వేసిన టెండర్లను ఆమోదించాలా? లేదా తిరిగి నిర్వహించాలా? అన్న విషయం పై అధికారులు నిర్ణయిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు.ఏది ఏమైనప్పటికీ మండలంలో మంత్రి, ఎంపీ అనుకూల వర్గాల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుతున్నాయి అన్న విషయం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

## గాస్పుల్‌హాల్ చర్చిలో రూ. 3 కోట్లు స్వాహా

**– సంఘం నుండి ఫిలిప్ విజయ్ కుమార్‌లు శాశ్వత బహిష్కరణ..**

**– మీడియా సమావేశంలో వెల్లడించిన ఫాస్ట్ రేట్ కమిటీ**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వంద సంవత్సరాల చరిత్ర కలిగిన అనంతపురం కోర్టు రోడ్డు గాస్పుల్ హాల్ చర్చి సంఘం లో రూ. మూడు కోట్లు స్వాహా జరిగింది. ఇందుకు సంబంధించి న వివరాలను మంగళవారం స్థానిక చర్చిలో ఫాస్ట్ రేట్ కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా సంఘ పెద్దలు వరప్రసాద్ రెడ్డి, ఆదినారాయణ, హెరాల్డ్ దేవ వరం మాట్లాడుతూ.. మా సంఘంలో పెద్దలుగా ఉన్న జిహెచ్ ఫిలిప్, విజయ్ కుమార్ లను ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన పెద్దలుగా అనర్హులుగా ప్రకటించామని, వారు ఆర్థిక లావాదేవీలు సరిగా చూపని కారణంగా డేవిడ్ రాజును, రాజేష్ ను సంఘం నుండి ఆరు నెలలు బహిష్కరించామన్నారు. ఇప్పటికే వారు సరైన లెక్కలు చూపకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తుండడంతో ఫిలిప్ విజయ్ కుమార్ తో పాటు వారి అనుచరులైన డేవిడ్ రాజు రాజేష్ ఎలమందయ్య ప్రభాకర్ సంపత్ కుమార్ లను శాశ్వతంగా బహిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. అవకతవకలకు పాల్పడిన మొత్తం డబ్బును చర్చికి తిరిగి చెల్లించాలని, న్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ప్రసాద్ డాక్టర్ ఐజాక్ అరోరా, టీ. నాగేంద్ర ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ స్టేట్ సెక్రటరీ కాంతి జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల వ్యక్తిత్వ హననంపై డిబేట్‌లో మాట్లాడడం దుర్మార్గం

**-తక్షణమే సాక్షి మీడియాను ప్రెస్ కౌన్సిల్ నుండి బహిష్కరించాలి**

**ధర్మవరం మేజర్ న్యూస్:** గత కొన్ని ఏళ్లుగా సాక్షి మీడియా మరియు పత్రికా యాజమాన్యం అమరావతి రైతుల పైన,అమరావతి మహిళల పైన విషం చిమ్ముతున్నారని తెలుగు మహిళలు అన్నారు. ధర్మవరం పట్టణంలో గల మహిళలు గాంధీనగర్ సర్కిల్ నుండి కళాజ్యోతి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న మహిళలు సాక్షి మీడియా డౌన్ డౌన్ తక్షణమే సాక్షి యాజమాన్యం రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని అనే నినాదాలతో ముందుకు కదిలారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహిళల వ్యక్తిత్వ హననంపై సాక్షి టీవీ డిబేట్ లో చర్చించడం దుర్మార్గమైన చర్య అని ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమరావతిని ప్రపంచంలోనే ఉత్తమ రాజధానిగా నిర్మించాలని చంద్రబాబు నాయుడు సంకల్పించిన తర్వాత ఇక్కడికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్న తరుణంలో అమరావతికి పెట్టుబడులు రాకుండా సాక్షి మీడియా ద్వారా




రకరకాలుగా అమరావతిపై జగన్ అండ్ కో విషం చిమ్ముతోందని మహిళలు అన్నారు.ఈ సందర్భంగా, సాక్షి డిబేట్లో మహిళలను కించపరిచిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజులతో కూడిన దిష్టిబొమ్మను కళాజ్యోతి సర్కిల్లో పెట్రోలు పోసి దహనం చేశారు. అదేవిధంగా సాక్షి పత్రికా ప్రతులను సైతం అందులో వేసి డౌన్ డౌన్ సాక్షి,డౌన్ డౌన్ సాక్షి మీడియా మహిళలను కించపరిచిన సాక్షి మీడియా యాజమాన్యం నశించాలి,అంటూ పెద్ద ఎత్తున మహిళలు నినాదాలు చేశారు.

# మహిళా లోకాన్ని కించపరిచి సమర్ధించుకుంటున్నారా ?

**-కొమ్మినేని, కృష్ణం రాజు, సజ్జల వ్యాఖ్యలపై రాప్తాడు నియోజకవర్గ మహిళల నిరసన**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అమరావతి వేశ్యల రాజధాని అంటూ నీచమైన వ్యాఖ్యలు చేయడమే కాకుండా.. ఇంకా దానిని సమర్ధించుకుంటున్నారంటూ సజ్జల రామకృష్ణారెడ్డి పై రాప్తాడు నియోజకవర్గ మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని మహిళల శీల హననం గురించి జగన్ మీడియాలో చర్చ జరపడమే కాకుండా ఆ చర్చను సమర్ధించుకుంటున్న తీరుకు నిరసనగా అనంతపురం రూరల్ పరిధిలో తెలుగుదేశం మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక కళ్యాణదుర్గం రోడ్డులోని నరిగమ్మ దేవస్థానం నుంచి మహిళలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలుగు మహిళలు, టి.ఎన్.ఎస్.ఎఫ్, తెలుగు యువత, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రాజా హొటల్ వరకు ఈ నిరసన ప్రదర్శన సాగింది. రోడ్డుపై సాక్షి ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాప్తాడు తెలుగు మహిళలు మాట్లాడుతూ అమరావతి రాజధాని పట్ల, రాజధాని ప్రాంతంలో ఉన్న మహిళల పట్ల దుర్భాషలాడటమే కాకుండా ఇంకా దాని గురించి సమర్ధించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఛానల్ లో ఇంతనీచంగా మాట్లాడుతుంటే.. దాని యజమానులైన భారతీ రెడ్డి, జగన్ రెడ్డిలు ఇప్పటి వరకు ఖండించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే కొమ్మినేనిని అరెస్ట్ చేశారని.. విశ్లేషకుడంటూ చెప్పుకునే కృష్ణంరాజును వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలన్నారు. వారు చేసిన వ్యాఖ్యలు యావత్ మహిళా లోకాన్ని అవమానపరచడమేనన్నారు. ఇలా మాట్లాడటమే కాకుండా సజ్జల రామకృష్ణారెడ్డి రాక్షసులంటూ మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. అమరావతి ప్రాంతంపై జగన్ రెడ్డి మొదటి నుంచి విషం చిమ్ముతున్నారు.. అందులో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేయించారన్నారు. దీనిపై భారతీ, జగన్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. అలాగే సాక్షి మీడియాను పూర్తిగా బ్యాన్ చేయాలని మహిళా నేతలు డిమాండ్ చేశారు.

# హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం

**పాల్గొన్న అధికారులు ఎంపీపీ నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానక ప్రభుత్వ వైద్యశాలలో 2025-26 సంవత్సరానికి సంబంధించి నూతనంగా ప్రారంభమైన ప్రభుత్వ వైద్యశాలలో మొదటి (హెచ్ డి ఎస్) సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన, కన్వీనర్ గా డాక్టర్ కార్తీక్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సర్పంచ్ రామ్మోహన్, జనసేన మండల కన్వీనర్ సుధీర్ పాల్గొన్నారు. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడుతూ బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాల కార్పొరేట్ హాస్పిటల్ తరహాలో ఉందని ఈ వైద్యశాలలో అభివృద్ధికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో ఎంపీపీ, జడ్పి నిధులతో 40 లక్షలతో సిమెంట్ రోడ్లు, వైద్యశాల అభివృద్ధి కోసం నిధులను ఖర్చు చేయడం జరిగింది. అలాగే మండల తహసిల్దార్ కార్యాలయం ని త్వరలోనే పాత ప్రభుత్వ వైద్యశాలలో మారుస్తారని, పాత వైద్యశాలలో ఇప్పటికే మరమ్మత్తులు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు, ఏఎన్ఎంలు, సిబ్బంది ఉన్నారని, ప్రతి రోజు పేషెంట్లు కూడా అధిక సంఖ్యలో వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నారని, కావలసిన మందులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే ప్రతి నెల 9, 10వ తేదీల్లో జరిగే ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ (పీఎం ఎస్ఎంఎ) కార్యక్రమం కింద మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 96 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, రక్తపరీక్ష జరిపి వారిలో హై రిస్క్ గర్భిణీ స్త్రీలు గుర్తించి వారికి తగు మందులు ఆరోగ్య సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారి పాటిల్ కొండారెడ్డి (మాజీ టిడిపి కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి) కుమారుడు గర్భిణీ స్త్రీలకు ప్రతినెల తొమ్మిదో తేదీ క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్నకు, జిల్లా కార్యదర్శి మల్లికార్జునకు, తహసిల్దార్ అనిల్ కుమార్ కు ఎంపీడీవో లక్ష్మీనారాయణకు, పాటిల్ కొండారెడ్డి కు ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పూలమాల వేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషికేష్, తగ్గుపర్తి రాజగోపాల్, సూపర్వైజర్ వెంకటరమణ వైద్య సిబ్బంది విజయకుమార్, వసంత, సరోజ, అశోక్, రాంబాబు, మరియు ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పరిటాల కుటుంబాన్ని విమర్శిస్తే సహించం

**ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి సుబ్బరాయుడు**



**రామగిరి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామంలో జరిగిన మైనర్ బాలికపై అత్యాచార ఘటనను ఖండిస్తూ మంగళవారం సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి తెలుగు దేశం పార్టీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. పరిటాల కుటుంబాన్ని విమర్శిస్తే సహించబోమని , వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని తెలిపారు. ఇటీవల కాలంలో మండలంలోని ఏడుగురాళ్లపల్లిలో జరిగిన సంఘటనలు పరిటాల కుటుంబానికి ఆపాదిస్తూ ఎలా పడితే అలా మాట్లాడుతున్నారని ఆయన ఆ మాటలను ఖండించారు. పరిటాల కుటుంబం అంటే మంచికి మారుపేరు అని బడుగు బలహీన వర్గాల కోసం మాజీ మంత్రి పరిటాల రవీంద్ర చాలా కృషి చేశారని దళితులంటే దళితులను అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు మా పరిటాల రవీంద్ర అని ఆయన తెలిపారు. అలాగే ఎవరైనా దళితులు పరిటాల రవీంద్ర కోసం వెళ్లినప్పుడు పరిటాల రవీంద్ర దళితులను తన పక్కనే కూర్చోబెట్టుకొని భోజనం వడ్డించేవారని ఈ సందర్భంగా ఆయన చేస్తున్నారు. దళితుల అభివృద్ధి కోసం కృషి చేసే పరిటాల కుటుంబంపై బురద చల్లాలని చూస్తే సహించబోమని ఆయన సందర్భంగా తెలిపారు. ఏడుగురాళ్లపల్లిలో జరిగిన సంఘటనకు కారణమైన నిందితులకు తగిన శిక్ష పడుతుందని రాజకీయాలకు ఆపాదించడం సరికాదని ఆయన హెచ్చరించారు.

# సాక్షి పత్రిక కార్యాలయాల మీద దాడులు అమానుషం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సాక్షి పత్రిక కార్యాలయాల మీద కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు దాడులు చేయడం, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావు ను అక్రమంగా అరెస్టు చేయడం అమానుషం వీటిని మేము తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నామని గుంతకల్లు డివిజన్ కమిటీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి బి సురేష్ అన్నారు. సాక్షి టీవీ ఛానల్ డిబేట్ లో పాత్రికేయుడు కృష్ణంరాజు అమరావతి రాజధాని పైన అనుచిత వ్యాఖ్యలు చేసినారని కూటమి ప్రభుత్వం సాక్షి మీడియా మీద దుష్ప్రచారాలు చేస్తూ కార్యాలయాల మీద దాడులు చేయిస్తూ పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా దౌర్జన్యాలు చేయడం కూటమి ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఎవరైనా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినప్పుడు అతని మీద చట్టప్రకారం చర్యలు తీసుకోవాలే గాని ప్రభుత్వమే దగ్గరుండి విధ్వంసకర చర్యలను ప్రోత్సహించడం అంటే రాష్ట్రంలో బీహార్ తరహా భూస్వామ్య అరాచక పాలనను ప్రజలకు అందించాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఇటువంటివి చేయడం వలన కూటమి ప్రభుత్వం మీద మరింత వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉన్నది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడం జరుగుతున్నది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రంలో మంచి పరిపాలన అందించాలి, లేకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తెలుపుతున్నామన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

**- పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గడియార స్తంభం పరిసరాల్లో దుకాణదారులు, తోపుడు బండ్లు, ఇతరత్రా వ్యాపారులు ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కఠిన చర్యలు తప్పుమని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాబ్ హెచ్చరించారు. మంగళవారం మేజర్ పంచాయతీ పరిధిలోని పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు బాధ్యత వహించాలని పట్టణంలో విస్తృత అవగాహన కల్పించారు. దుకాణదారులు, తోపుడు బండ్లు, ఇతర వ్యాపారులు తమ పరిధిలోని ప్లాస్టిక్ వ్యర్థాలను పోగుచేసి పంచాయతీ సిబ్బందికి ఇచ్చి సహకరించాలని లోడ్ స్పీకర్ ద్వారా విస్తృత ప్రచారం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి బదిలీ

**సన్మానించిన ఫర్టిలైజర్స్ సంఘం సభ్యులు**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం వ్యవసాయ అధికారిగా ఆరు సంవత్సరాల పాటు పని చేసిన శ్రావణ్ కుమార్ కళ్యాణ దుర్గంకు బదిలీ అయ్యారు. కనేకల్ పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ సీడ్స్ డీలర్ సంఘం. ఆధ్వర్యంలో సన్మానం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ సంఘం అధ్యక్షులు చాంద్ భాషా, గౌరవ అధ్యక్షులు మహేష్ గుప్తా, శివగంగ శరత్, తుకారం చంద్రశేఖర్ రెడ్డి, అంబాపురం సురేంద్ర రెడ్డి, అశోక్, అరుణాచలం డిపి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

**-గాలి వానకు లక్షల్లో పంట నష్టం**
**-ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి**
**-వైయస్సార్ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పాటిల్ శ్రీనివాసులు**





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** గాలి, వాన కారణంగా మండల వ్యాప్తంగా బీర తోటలు, మరియు మొక్కజొన్న తోటలలో సాగు చేసిన పంటలు నెలకు లక్షల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని వాళ్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పాటిల్ కురుబ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం రాత్రి కూసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా వందల ఎకరాలలో బీర అంతే కాకుండా మొక్కజొన్న పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు. నక్కలపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే రైతు 8ఎకరాలలో బీర పంటను రూ.10లక్షల పంట సాగు చేశారు. అయితే సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పంట మొత్తం నెలకొరగడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న వైఎస్ఆర్ పార్టీకి చెందిన రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు ఆ పొలాన్ని సందర్శించి రైతుల బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో బీర, మరియు మొక్కజొన్న పంట నష్టపోయిన ప్రతి ఒక రైతును ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన తెలిపారు. మహిళా రైతు లక్ష్మీదేవి మాట్లాడుతూ 8ఎకరాల్లో దాదాపు 10లక్షలు పెట్టుబడి పెట్టి బీర పంట సాగు చేశామని అకాల వర్షానికి గాలి రావడంతో తీవ్రంగా పంట నష్టపోయామని ప్రభుత్వం తమను అన్ని విధాల ఆదుకోవాలని ఆమె తెలిపారు.

# షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న విద్యార్థినికి అభినందనల వెల్లువ



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** 2024 - 2025 విద్యా సంవత్సరంలో 10వ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కుల సాధించిన (600-589) జీవన విద్యార్థినికి షైనింగ్ అవార్డు ( ప్రశంస పత్రం) బహుకరించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరి రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తచెరువులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు, నగదు రూపేనా అందించి ప్రోత్సహించారు. ఇందులో భాగంగానే హిందూపురం పట్టణంలోని విద్యానగర్ కు చెందిన మలుగూరు నరసింహులు శిరీష దంపతుల కుమార్తె విద్యార్థినీ కేఏ. జీవన శ్రీ చైతన్య పాఠశాలలో మంచి క్రమశిక్షణ గల విద్యనభ్యసించి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 589 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా షైనింగ్ అవార్డు, 20 వేల రూపాయలు నగదు అందుకుంది. భవిష్యత్తులో ఉన్నతమైన విద్యను అభ్యసించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ విద్యార్థినినీ అభినందించారు. పట్టణంలోని పుర ప్రముఖులు, దళిత సంఘాల నాయకులు, తదితరులు విద్యార్థిని జీవనను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు తన కుమార్తెను అభినందించి ఆశీస్సులు అందజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత కుట్టు శిక్షణను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** మహిళలను ప్రోత్సహించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని నిజాంవలి కాలనీ లో గురుకుల మైనార్టీ హాస్టల్ నందు బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారని తెలిపారు. నేడు ప్రతి మహిళ పొదుపు ద్వారా వచ్చిన ఆదాయంతో తమ పిల్లలను చదివించుకుం టున్నారని వారి భవిష్యత్తు కు బంగారు బాటలు వేస్తుండటం జరుగుతోందని ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమేనని పేర్కొన్నారు. తనకు రాజకీయ జీవితం ఇచ్చింది నిజాంవలి కాలనేనని, అప్పట్లో ఇక్కడ నీటి సమస్య ఉండడంతో నిజాంవలి కాలనీలో బోరు వేయించి, ట్యాంకర్ ద్వారా కాలనీ వాసులకు నీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా గత టీడీపీ ప్రభుత్వం హయాంలో నిజాంవలి కాలనీకి చెందిన మైనార్టీ మహిళను చైర్పర్సన్ చేసిన ఘనత కూడా టిడిపికే దక్కిందన్నారు. అలాగే గత వైసిపి ప్రభుత్వం లో బీడీ కార్మికుల కోసం ఉన్న భవనాన్ని కూలగొట్టారని, అప్పట్లోనే తాను టిడిపి ప్రభుత్వం వస్తే నిజాం వలి కాలనీలో బీడీ కార్మికుల కోసం కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని పేర్కొన్నానని త్వరలోనే కార్యరూపం దాల్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తనకు నిజాంవలి కాలనీ వాసులు అంటే తనకు అభిమానం అని తెలియజేశారు. ఈసారి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకులను బలపరచాలని మహిళలను ఎమ్మెల్యే కోరారు. ఈనెల 12 నుంచి14 తేదీ లోపు తల్లుల ఖాతాలలో అమ్మకు వందనం నగదను జమ చేస్తామని వివరించారు. డబ్బులు లేకపోయినా ఏ ఒక్క పథకం ఆగిపోకుండా ఇచ్చిన హామీలు అమలు చేస్తామని, అలాగే కుట్టు మిషన్లు శిక్షణలో పాల్గొన్న వారికి శిక్షణ అనంతరం మిషన్లు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం మనందరి ప్రభుత్వమని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. కదిరి నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, వార్డ్ కౌన్సిలర్ మహబూబ్బాషా, టిడిపి నాయకులు కేఎస్ బహవుద్దిన్, బాబయ్య, టిడిపి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.




## ఆవులన్న గ్రామంలో
## గాలులకు వర్షానికి నేలకొరిగిన బీర పంట

**-పంటలపై వర్షం దెబ్బ**
**-దాదాపు నాలుగు రూ లక్షల పంట నష్టం**
**-అధికారులే ఆదుకోవాలి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో ఆదివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు, వర్షానికి ఆవులన్న గ్రామ రైతు యు ఈరమ్మ కి చెందిన మూడు ఎకరాల బీరపంట నేలకు ఒరిగింది. దాదాపు నాలుగు లక్షలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే పంట చేతకొచ్చే సమయంలో అకాల వర్షాలు, ఈదురు గాలులకు అవి నేలకూలడంపై రైతుకు రూ.4లక్షలు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కావున వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన పంట పొలమును సందర్శించి ఎంత నష్టం వాటిల్లిందో అంచనా వేసి, ప్రభుత్వం నుంచి నష్టపరం అందించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు రైతు కోరుకుంటున్నారు.

## వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేసిన ఏవో



**గార్లదిన్నె మేజర్ న్యూస్** మండల పరిధిలోని మర్తాడ గ్రామంలో రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు అనంతరం మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లా డుతూ..ప్పటివరకు వరకు గార్లదిన్నె మండ లంలో రైతు సేవా కేంద్రల లో 462 ఫార్మర్స్ , 400 కీ టల్స్ రిజిస్ట్రేషన్ చేస్కోవడం జరిగింది అందులో 214 మంది రైతులు 180 క్వింటాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలోమాజీ ఉపసర్పంచ్ చల్లా నాగరాజు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆవుల శ్రీనివాసులు , కే వెంకటేష్ , పయ్యావుల సుబ్బారావు వార్డు నెంబర్, రాము వార్డు మెంబర్, తదితరులుకోటంక గ్రామం లో సర్పంచ్ లక్ష్మి గ యెర్రిస్వామి మరియు ఇతరులు వీఎ ఏ నరేష్, హరిత హాజరయ్యారు

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-వైద్యాధికారి శివకృష్ణ**



**రాప్తాడు మేజర్ న్యూస్** :గర్భవతులకు పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గర్భవతులకు వైద్యాధికారి శివకృష్ణ సూచించారు మంగళవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలు గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి రక్త పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి శివకృష్ణ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పళ్ళ రసాలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు అనంతరం వైద్య పరీక్షల కోసం వచ్చిన 80 మంది గర్భవతులకు దాతలు పులిపాటి శ్రీకాంత్, యోగేంద్ర సహకారంతో భోజన వసతి కల్పించారు . ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివప్రసాద్ , వైద్య సిబ్బంది నరసింహ, అరుణ ,శ్రీధర్ మూర్తి ,ఆశలు, ఏఎన్ఎం పాల్గొన్నారు

## ముగిసిన కిషోర వికాసం వేసవి తరగతులు



**తాడిమర్రి, మేజర్ న్యూస్** కిషోరి వికాసం కార్యక్రమాన్ని తాడిమర్రి మండలం లొ గత నెల 2 ప్రారంభించిన వేసవి తరగతులు మంగళవారం నాటితో ముగిసినట్లు ఐసిడిఎస్ సూపర్ వైజర్ లలితమ్మ తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల ను తల్లిదండ్రులకు సత్య సాయి జిల్లా నుంచి వచ్చిన పి. ఓ మురళీధర్ వివరించారు.సోషల్ వెల్ఫేర్ ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు పట్ల ప్రేమానురాగాలు ఉన్నప్పుడే ఎటువంటి అవ్వాంచనీయ సంఘటనలు ఎదురుకావనారు. ఈ సమ్మర్ క్యాంపు లొ 12 అంశాల పై చర్చ జరింగిందని సూపర్ వైసర్ లలితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమం లొ అంగనవాడి కార్యకర్తలు, ఆయాలు, నాగలక్ష్మి, అలివేలమ్మ, జయలక్ష్మి, హరిత, భారతి, పిల్లల తల్లిదండ్రులు కిషోర బాలికలు పాలుగోనంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాల్గొన్నవారికి మిఠాయి పంపిణీ చేశారు

## ఆటో అదుపుతప్పి పల్టీ.. మహిళ మృతి



**కూడేరు మేజర్ న్యూస్ :-** కూడేరు మండలం జల్లిపల్లి వద్ద అనంతపురం బళ్లారి జాతీయ రహదారిపై ఆటో అదుపుతప్పి పల్టీ పడడంతో శివ వేణి అనే మహిళ (28) కు అక్కడ ఉన్న రాయి బలంగా తలకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. భర్త ఆటో డ్రైవర్ ఆనంద్, కొడుకు విక్రమ్ కు తీవ్రంగా గాయపడ్డారు. వీరు అనంతపురం మూడవ రోడ్ కు చెందిన వాళ్లు. అనంతపురంలో వికలాంగుల సమావేశం నిర్వహించుకుని కొర్ర కోడు డ్యాం చూసుకొని తిరిగి వస్తుండగా జల్లిపల్లి దగ్గర ఎనుము అడ్డం రావడంతో ఆటో అదుపుతప్పి ప్రమాదం జరిగినట్లు కూడేరు సిఐ రాజు విలేకరులకు తెలిపారు.



## సామూహిక అత్యాచారానికి గురైన బాలికకు మెరుగైన వైద్యం అందించాలి

### – సిపిఐ జిల్లా కార్యదర్శి సీ. జాఫర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కామాందుల చేతుల్లో సామూహిక అత్యాచారానికి గురైన దళిత బాలికకు మెరుగైన వైద్యం అందించాలని అనంత సర్వజన ఆస్పత్రి సూపరిడెంట్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి సీ. జాఫర్ కోరారు. సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలికను సిపిఐ నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని సూపర్డెంట్, డిప్యూటీ ఆర్ఎంఓ హేమలతను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సి. జాఫర్ మాట్లాడుతూ... రామగిరి మండలానికి చెందిన దళిత బాలికపై 18 మంది కామాంధులు ఆరు నెలలుగా .. బ్లాక్మెయిల్ చేస్తూ అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. బాలిక విషయంలో రాజకీయాలు చేయకుండా నిందితులకు కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంపై సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవాదులు కామాంధుల పక్షాన కేసులు తీసుకోకూడదని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వాలు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు కఠినమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, భాష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థలు చేస్తున్న విద్యా దోపిడీని అరికట్టాలి


### – ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్




హిందూపురం మేజర్ న్యూస్: – ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయలు దండుకుంటున్న శ్రీ చైతన్య విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరసింహామూర్తి మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. అదేవిధంగా యుకేజీ నుండి 10 వ తరగతి వరకు రూ.24 వేల నుండి 42 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అయితే పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, ఇతర సామాగ్రి కొనాలని నిబంధన పెట్టి రూ.9 వేల వరకు మరో రూపంలో ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ ,శివ, మహేష్ ,ప్రభాకర్ ,అభిలాష్, సునీల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర అవార్డుల గ్రహీత డా. ఓ పెద్దన్నకు సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: విహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర అవార్డుల గ్రహీత డాక్టర్ ఓ.పెద్దన్న జన్మదిన వేడుకలు మంగళవారం నగరంలో ఎంఆర్పిఎస్ విహెచ్పిఎస్ మహిళ అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్ర కుమారి, రాప్తాడు జయమ్మల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దన్నకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దన్న వికలాంగుల హక్కుల కోసం పోరాడుతూ సమాజంలో వికలాంగులకు, పేదవర్గాలకు, రైతులకు, మహిళకు ఎక్కడ అన్యాయం జరిగినా.. వారి పక్షాన నిలబడి పోరాటము చేసి ఎన్నో హక్కులు సాధించిన వ్యక్తిగ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. అలాంటి వ్యక్తి నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి రేకుల కుంట రామాంజనేయులు, టీడీపీ సోషియల్ మీడియా ఇంచార్జి సింగనమల మొండిపోగుల యెర్రి స్వామి, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు చకారీ ఎర్రిస్వామి పాల్గొన్నారు.



## విత్తన వేరుశనగ కాయలు పంపిణీ చేసిన మాజీ మంత్రి పల్లె

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఖరీఫ్ సీజన్లో రైతులకు రాయితీ పై ప్రభుత్వం విత్తన వేరుశనక్కాయలను పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగానే మంగళవారం మండలంలోని రైతు భరోసా కేంద్రంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో విత్తన వేరుశనక్కాయలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో ఆజాద్, వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నే పలువురు మాట్లాడుతూ రైతన్నలకు తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని, 30 కేజీల వేరుశనగ బస్తా ధర 1674 రూపా యలు చెల్లించి రైతులు చేసుకోవచ్చున్నారు. రైతుల కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు వేరుశనక్కాయలు తీసుకుని సాగు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని డ్రిప్పు ఇతర సంక్షేమ పథకాలు పొందాలని సూచించారు. 624 బస్తాలను 215 మంది



రైతులకు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది రాధమ్మ, మహేష్, భాస్కర్ నాయక్, ఏ ఈ ఓ రంగాచారి, లోకేష్ నాయక్ ,అస్లాం, వినోద్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి నేతలను వెంటాడుతున్న ఎన్నికల హామీల భయం

### – వైయస్ఆర్ సీపీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బాకే హాబిబుల్లా

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం పూర్తయినా.... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అములు చేయలేక పూర్తిగా విఫలమై.. రోజురోజుకు తమ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత పెరుగుతుందన్న భయం కూటమి నాయకుల మాటల్లో స్పష్టంగా కనిపిస్తోందని వైఎస్ఆర్సిపి జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు బాకే హాబీబుల్లా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనలో ఇచ్చిన హామీలు అమలు కు... వాయిదాల మీద వాయిదాలతో దినాలను ముందుకు దొబ్బడం వల్ల తమ ప్రభుత్వము పై వస్తున్న ప్రజా వ్యతిరేకతను, ఇంకోపక్క రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి కి ప్రజల్లో వస్తున్న ప్రజాధారణ స్పందన చూసి, కూటమి నాయకులకు జగన్ భయం వెంటాడుతుందన్నారు. ఈ కారణంగానే కూటమి ప్రభుత్వం అడ్డంగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, అక్రమ కేసులు పెట్టి భయాందోళనకు గురిచేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరసన ప్రదర్శనలకు వస్తున్న ప్రజా స్పందన చూసి భయంతో కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు హామీలపై దృష్టి సారిస్తున్నట్టు కనబడుతోందన్నారు. గత 2024 ఎన్నికల్లో గెలిచిన



తర్వాత చలనం లేక మూల పడ్డ హామీల పత్రం "ప్రజగళం మేనిఫెస్టో" పై పేరుకు పోయిన దుమ్మును దులిపి ఇచ్చిన హామీలలో కొన్ని అములు చేస్తామని మళ్ళీ మళ్ళీ చెప్పడం చూస్తుంటే టీడీపీ కి భవిష్యత్తు కష్టంగానే ఉన్నట్లుగా టీడీపీ నాయకులు భావించి నట్టుగా కనిపిస్తున్నదన్నారు. భవిష్యత్తు లో పార్టీ గెలుపుకు జనసేన బీజేపీ పార్టీలతో పొత్తు అనివార్యమని అందరం కలిసి సాగాలని అనే విషయాన్ని స్వయంగా బాబు, లోకేష్ గతంలో మహానాడు ప్రసంగాల్లో చెప్పడం చూస్తుంటే టీడీపీ పార్టీ ఒంటరిగా పోటీ చేసి గెలవడం కష్టంగానే ఉన్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. భవిష్యత్తు లో పార్టీ గెలుపు కోసం ఇప్పటి నుండే పొత్తుల కోసం బహిరంగ సభలో మాట్లాడడం చూస్తుంటే పార్టీకి కష్టకాలం మొదలైందని హాబీబుల్లా తెలియజేశారు.

## నరహంతకులను కఠినంగా శిక్షించాలి

### తన్మయి ఆత్మ శాంతించాలి – అఖిల భారత రైతు కూలీ సంఘం

కూడేరు మేజర్ న్యూస్: రాష్ట్రంలో దళిత ఆడకూతురుల పైన జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కూడేరు మండల కేంద్రంలో కలగల రోడ్డు సర్కిల్ నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ముక్కాల గంట పాటు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నాయకులు మాట్లాడుతూ.. పది రోజుల క్రితం ఉమ్మడి జిల్లా అయినటువంటి శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పేరూరు పంచాయతీ ఏడు గుర్రాల పల్లిలో ఒక దళిత అమ్మాయిని 14 మంది రౌడీ కీచకులు గత కొన్ని నెలలుగా అమ్మాయిని బంధించి ఎవరికి తోచినప్పుడల్లా అమ్మాయి పైన అత్యాచారం చేస్తూ ఆ అమ్మాయికి నరకయాతన చూపించడమే కాకుండా అమ్మాయిని గర్భవతి అని కూడా చేయడం జరిగింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి వారిని కేసుల వరకే పరిమితం కాకుండా కఠినంగా శిక్షించే నడిరోడ్డులో ఉరితీయాలని తెలిపారు. కూడేరు మండలం బ్రాహ్మణపల్లి దగ్గర



ఉన్నటువంటి మణిపాల్ స్కూల్ వెనకాల 18 ఏళ్ల యువతిని ప్రేమ పేరుతో వంచించి ఆ అమ్మాయి ప్రేమించిన వాడిని పెళ్లి చేసుకోవాలని డిమాండ్ చేస్తుండడంతో ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్న నరహంతకులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత రైతుకూలి సంఘం కోరుతున్నది అని తెలిపారు. ఇలాంటి దుర్ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరికట్టాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తవళం పంచాయతీ రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర రైతాంగానికి 40శాతం సబ్సిడీ తో వేరుశనగ విత్తనాలు అందించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ తవళం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణప్ప, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, చారుపల్లి కృష్ణారెడ్డి, చిన్ని కృష్ణ, తెలుగు యువత నాయకులు షేక్ మహబూబ్, సచివాలయ సిబ్బంది జహీర్, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## అనాథ ఆశ్రమంలో ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్: శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు తెలుగుదేశం సీనియర్ నాయకులు లేపాక్షి మండలం మాజీ కన్వీనర్ రాయపాటి మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక పట్టణం రహమత్పూర్ సర్కిల్లో ఉన్న శ్రీ సత్య సాయి ప్రేమ సదన్ అనాథ ఆశ్రమంలో చిన్నారుల మధ్య ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, టిడిపి లేపాక్షి మండల కన్వీనర్ కె. అభిలాష్,తెలుగుదేశం నాయకులు నాగరాజు, మంగేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు నాయకులకు పంచిపెట్టారు. దాదాపు 50 మంది చిన్నారులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా బాలయ్యకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని రాజకీయాల్లోనూ మరింత సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించే విధంగా, మరెన్నో అవార్డులు రివార్డులు సాధించాలని పిల్లలు, నాయకులు, అభిమానులు దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోద రవి, పులమతి మాజీ సర్పంచ్ కొటి పన్న, అశ్వర్థ నారాయణ, రవీంద్ర కుమార్, బాబావాలి, ఆవుల రెడ్డి, ఎన్.బి.కె ఫయాజ్, శివానంద, అన్నాథ ఆశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.

## జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అధినేత పవన్ కళ్యాణ్ వెన్నంటి ఉండిన జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి ఆకాంక్షించారు. మంగళవారం స్థానిక మంగళగిరి జనసేన సెంట్రల్ పార్టీ కార్యాలయంలో ఆయన ఎమ్మెల్సీ హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలను గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోండి..

### - పశు వైద్య అధికారులు

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం శివపురం గ్రామంలో గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగినది.ప్రభుత్వం ఈనెల 1 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నీలి నాలుక వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న గొర్రెలకు మొదటి విడతగా ఉచితంగా టీకాలు వేసినట్లు పశు సంవర్ధక శాఖ అనంతపురం డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ వై.రమేష్ రెడ్డి,శింగనమల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జి.పద్మనాభం తెలియజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నీలి నాలుక వ్యాధి ముఖ్యంగా నవంబర్ ,డిసెంబర్,జనవరి మాసాలలో అధికంగా వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేశారు. మారుతున్న వాతావరణ కారణంగా ముందస్తుగానే వచ్చే అవకాశం ఉన్నటువంటి ప్రాంతాలలోని గొర్రెలకు, మేకలకు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు.ఈ టీకాలు గొర్రెలకు నీలి నాలుక వ్యాధి రాకుండా కాపాడతాయని ప్రభుత్వం గొర్రెలు,మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు కూడా సరఫరా చేయనున్నట్లు తెలియజేశారు. వీటిని గొర్రెల,మేకల కాపరులు వినియోగించుకొని గొర్రెల,మేకల సంపదను అభివృద్ధి పరచుకోవాలని గొర్రెల కాపరులకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సలకం చెరువు పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,అనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్స్ వరలక్ష్మి, హరికృష్ణ,సాయి, ఫయాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ జగన్‌కు ప్రవాసాంధ్రులను పరిచయం చేసిన ఆలూరు సాంబశివారెడ్డి





శింగనమల,మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వివిధ దేశాల నుంచి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవాస భారతీయుల నేతలను తాడేపల్లి లోని పార్టీ క్యాంపు కార్యాలయంలో శింగనమల నియోజకవర్గం వైయస్సార్ సీపీ నాయకులు ఎన్ఆర్ఐ కో ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పరిచయం చేశారు.వివిధ దేశాల నుంచి వచ్చిన వైస్సార్సీపీ ప్రవాస భారతీయుల నేతల అభిప్రాయాలను జగన్మోహన్ రెడ్డి తెలుసుకున్నారు.ప్రపంచవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి ప్రవాసాంధ్రులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది.పార్టీ బలోపే తానికి తమ వంతుగా కృషి చేస్తామని రానున్న ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్నను చేసుకోవాలన్న సంకల్పంతో పార్టీని ప్రపంచవ్యాప్తంగా మరింత బలపరుస్తామని ప్రవాసాంధ్రులు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగనన్నను తమకు పరిచయం చేసినం దుకు ఎన్నారై కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి వైయస్సార్సీపి ప్రవాసాంధ్ర నేతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్,కో కన్వీనర్లు కువైట్ మ్రరి కల్యాణ్, జాఫర్ హుస్సేన్ ,ఖతార్,అడ్వైజర్లు కువైట్ వీపీ రామచంద్రా రెడ్డి,గజ్జల నర్సారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కువైట్ షేక్ సబ్దర్,సౌదీ అరేబియా కమిటీ మెంబర్ షేక్ ఇలాహీ,చంద్రలేఖ,శ్రీనివాస రెడ్డి అట్లాంటా, యూ.ఎస్.ఏ, సాయి కొప్పినేని మెల్బోర్న్, ఆస్ట్రేలియా దేశస్థులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని తన్మయి కుటుంబ సభ్యులకు పరామర్శ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దారుణ హత్యకు గురైన ఇంటర్మీడియట్ గిరిజన విద్యార్థిని తన్మయి కుటుంబ సభ్యులను డి టి డబ్ల్యూఓ రామాంజనేయులు, అనంతపురం అర్బన్ తహసిల్దార్ హరికుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరి మెట్ల ఎల్లన్న, జె రామన్న, మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేష్, శివశంకర్ వరప్రసాద్ లు మంగళవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం నుండి తాగిన న్యాయం జరిగేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.

## మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు

### - మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి

హిందూపురం మేజర్ న్యూస్: - శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో హిందూపురం మార్కెట్ యార్డ్ రూపురేఖలు మారుస్తామని మార్కెట్ యార్డ్ నందు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపడతామని అదేవిధంగా రైతులకు వ్యాపారులు తో సమన్వయపరిచి ఎటువంటి సమస్య లేకుండా చూస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, సమన్వయకర్త శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నాడు మార్కెట్ యార్డ్ నందు మండి మర్చంట్, నూతన మార్కెట్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, డైరెక్టర్ల తో సమావేశం నిర్వహించారు. అదేవిధంగా చైర్మన్ డైరెక్టర్ల కు, మండి మర్చంట్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి చంద్రమౌళి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ భేవన హల్లి ఆనంద్, కౌన్సిలర్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్ బాలచంద్ర నాయక్, డైరెక్టర్లు వెంకటలక్ష్మి, మాలక్క ,మండి మర్చంట్ అసోసియేషన్ నాయకులు శ్రీకాంత్, శ్యాంబాబు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం నందు ఎస్కే యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆదేశానుసారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఆర్ ఎన్ రవి కుమార్ అధ్యక్షత వహించారు. యోగ అనేది ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని తెలియజేశారు. యోగా వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు డాక్టర్ వి రాజ మహమ్మద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి ఓబిలేసు దస్తగిరి భాస్కర్ నాయక్ గంగ రాజు ఆనంద్ రామాంజనేయులు హరీష్ ఉదయ్ సామకోటి శంకర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రైతులకు సబ్సిడీ వేరుశనగ పంపిణీ

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని కళ్ళుమరి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద రైతులకు సబ్సిడీ వేరుశనగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం రాయితీతో రైతులకు వేరుశనగను పంపిణీ చేస్తోందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేరుశనగ కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రం వద్ద అధికారులను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని గ్రామపంచాయతీ రైతులకు సర్పంచ్ నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పౌర్ణమి సందర్భంగా నేడు భూమా నంద ఆశ్రమంలో అన్నపూర్ణేశ్వరి దేవి ఉత్సవ ఊరేగింపు

## – ఆశ్రమ వ్యవస్థాపకులు, వాస్తు పండిట్ ధనుంజయ స్వామి



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమానంద ఆశ్రమ వ్యవస్థాపకులు ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో నేడు ఆశ్రమంలో ఉన్నపూర్ణేశ్వరి అమ్మవారి విగ్రహ ఉత్సవ ఊరేగింపు కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం, గురు భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని అదేవిధంగా భజన కార్యక్రమానికి వచ్చే స్త్రీ,,పురుష భక్తాదు లకు చీరలు, పంచెల వస్త్ర దాన కార్యక్రమం నిర్వహిస్తామని వాస్తు పండిట్ ధనుంజయ స్వామి తెలిపారు. ఈ శుభ కార్యక్రమాలకు భక్తాదులు భజన బృందం వారు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తాదులకు వాస్తు పండిట్ ధనుంజయ స్వామి సూచించారు.

# ఆగ్రో కెమికల్ లేబుల్స్‌తో నకిలీ ఉత్పత్తులు...

## జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని సంస్థ ప్రతినిధుల విజ్ఞప్తి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వ్యసాయ రంగంలో ఆగ్రో కెమికల్స్ సంస్థకు ఎంతో మంచి పేరు ఉన్న విషయం తెలిసిందే. అయితే దీన్నే క్యాష్ చేసుకోవాలనుకున్న కొందరు వ్యక్తులు నకిలీలకు పాల్పడుతున్నారు. అందులో చాచాని గత ఏడేళ్లుగా అక్రమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ చట్ట విరుద్ధమైన నెట్వర్క్ నిర్వహిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. పేరొందిన ఆగ్రో కెమికల్ లేబుల్స్ గల నకిలీ ఉత్పత్తులను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కర్ణాటక, ఢిల్లీ హర్యానా రాజస్థాన్ పంజాబ్ ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలలో ఈ నకిలీ వ్యాపారం సాగించడంతో కీలక నిందితుల్లో ఒకరైన రాజేంద్ర చాచాని ని ఈ ఏడాది మే 28న రాజస్థాన్లోని చిత్తోర్ గడ్ జిల్లా బసీ గ్రామంలో స్థానిక పోలీసుల సహాయంతో తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేయడంతో ఈ నకిలీ వ్యవహారం పూర్తిస్థాయిలో బయటపడిందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. కావున రైతులు ఆగ్రో కెమికల్స్ ను పరిశీలించి, నాణ్యమైనవి కొనుగోలు చేసి మంచి దిగుబడులు సాధించాలని వారు కోరారు.

# కిషోర వికాసం సమ్మర్ క్యాంపు కార్యక్రమం

తాడిపత్రి మేజర్ న్యూస్:తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీ సచివాలయం -01 ఆర్పిజి స్కూల్ నందు కిషోరీ వికాసం సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ సాజిదా బేగం,ఎంఈఓ నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, ఆది శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, సూపర్వైజర్లు రామలక్ష్మి,



నారాయణమ్మ, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కిశోర వికాసం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. అలాగే మహిళా పోలీస్ సాయి వైష్ణవి బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. అలాగే ఎంఈఓ ఆడపిల్లల విద్య గురించి, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. అనంతరం పలు పోటీల్లో విజయం సాధించిన బాలికలకు బహుమతులు అందజేశారు. చివరగా బాలికలతో చక్కగా చదువుకుంటామని, బాల్య వివాహాలను వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పుల్లయ్య, అంగన్వాడి టీచర్ మాధవి, వరలక్ష్మి, హెల్పర్ వసంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్: నగరంలోని కోర్టు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న జోడియో షో రూమ్ వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన ఏ అజయ్ కుమార్ అనే యువకుడు మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఏసీ రిపేరు పనిచేసుకుంటూ జీవనం చేస్తున్న అతను ఏసి ఫిట్టింగ్ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ ప్రసరించడంతో కింద పడిపోయాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# మహిళలపై అత్యాచారాలకు పాల్పడితే కఠిన చర్యలు

అనంతపురంక్రైమ్, మేజర్ న్యూస్ : చిన్నపిల్లలు, మహిళలు బలహీనులపై ఎవరైనా అత్యాచారాలు, దాడులకు పాల్పడితే వారిని ఎవ్వరూ కాపాడలేరు అని అనంతపురం రేంజ్ డీఐజీ డా. శెముషి, ప్రకటనలో తెలియజేశారు. ఇటీవలి రోజులలో అనంతపురం రేంజ్ పరిధిలో మహిళలపై, చిన్నారులపై అత్యాచారాలు దాడుల ఘటనలు పెరిగిపోతున్నాయని డీఐజీ డా. శెముషి, తీవ్రంగా పరిగణించారు. ఇలాంటి పాశవిక ఘటనల్లో పాల్గొనేవారికి ప్రభుత్వ పథకాలు లేదా రాయితీలు ఇవ్వకుండా చూడాలని ప్రభుత్వం వద్దకు ప్రత్యేక సిఫారసు చేస్తామని స్పష్టం చేసారు. అత్యాచారం దాడులు చేసే వ్యక్తులపై రౌడీషీట్లు తెరిచి, వారిని జిల్లా నుంచి వెలివేసేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి నేరాల్లో పాల్గొనే వారిపై క్రిమినల్ కేసులు మాత్రమే కాకుండా, అవసరమైతే కౌన్సిలింగ్, కఠిన చర్యలు అమలు చేయడాన్ని కూడా ఉపేక్షించమ న్నారు. కొంతమంది రౌడీషీటర్లు అమాయకులను బెదిరిస్తున్నట్లు తమ



దృష్టికి వచ్చినట్లు చెప్పారు. వారు ఎంత పెద్దవారైనా, చట్టపరమైన చర్యలు తప్పక అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు..

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో సినీ నటుడు నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకలను బాలకృష్ణ సంగం ప్రెసిడెంట్ సి.రంగనాయకులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సందర్భంగా రంగనాయకులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తాడిపత్రి పట్టణ బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు రంగనాయకులు అఖండ 2 సినిమాలోని డైలాగు చెప్పి వారు తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బాలకృష్ణ అభిమానులు జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు సి. రంగనాయకులు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి లక్ష్మిరెడ్డి, కోశాధికారి వెంకటరమణ, ఉప కార్యదర్శి నాగిరెడ్డి, ఆర్గనైజర్ చలమారెడ్డి, చల్లవారిపల్లె జనార్దన్ నాయుడు,



కరస్పాండెంట్ వెంకటేష్, కార్యవర్గ సభ్యులు రాముడు, చిన్న రాముడు, అబ్దుల్ రసూల్, బుజ్జి, బాబు, అవినాష్, నాయుడు, రామకృష్ణ, సుమో రెడ్డి, నాగరాజు, భాష ఇంకా తదితర బాలకృష్ణ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సినీ నటుడు హిందూపూర్ శాసనసభ్యులు పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత 50 సంవత్సరాలు తిరుగులేని హీరో లెజెండ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా మడకశిర శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టడం జరిగింది. నందమూరి బాలకృష్ణ కి ఆయురారోగ్యాలు భగవంతుడు ప్రసాదించాలని ఇంకా తిరుగులేని రికార్డులు సాధిం లని సినీ జీవితంలో రాజకీయ జీవితంలో తిరుగులేని నాయకుడిగా ఎదగాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు



పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ



గుమ్మగట్ట మేజర్ న్యూస్: గుమ్మఘట్ట మండలం బేలోడు గ్రామంలో శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ప్రభుత్వ సబ్సిడీ లో వచ్చిన వేరుశెనగ ను బేలోడు గ్రామ మాజీ సర్పంచ్ తనయుడు టిడిపి యువ నాయకుడు సంజీవ ఆధ్వర్యంలో రైతులకు వేరుశనగ పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రైతుల అభ్యున్నతి సాధ్యమవుతుందని అన్నారు. 40% శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్‌తో వ్యవసాయ శాఖ కార్యాలయం అధికారులు సంప్రదించి సబ్సిడీ వేరుశనగ విత్తనాలను ప్రతి రైతు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో సబ్సిడీతో రైతన్నలకు అందించే వేరుశనగ విత్తన కాయలు పంపిణీ ప్రారంభోత్సవం మండల వ్యవసాయ అధికారిని భారతీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పి.కొత్తపల్లి రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ కోనపల్లె రమణారెడ్డి, సర్పంచ్ సూరి లు విచ్చేసి రైతన్నలకు సబ్సిడీ విత్తన వేరుశనగ బస్తాలను రైతన్నలకు అందజేశారు. రైతులు సబ్సిడీ వినియోగించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మణికంఠ లతోపాటు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

### సిపిఐ రైతు సంఘము

కూడేరు మేజర్ న్యూస్: అర్హులైన. కౌలు రైతులందరికీ. కౌలు రైతుగుర్తింపు కార్డులు ఇవ్వాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి.డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. రైతులకు అన్నదాత సుఖీభవ అందజేయాలని. బ్యాంకులో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అమలు చేయాలని. తదితర డిమాండ్లతో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం . నియోజకవర్గ కార్యదర్శి. రమణ. రైతు సంఘంనియోజకవర్గ కార్యవర్గసభ్యులు మంచినీళ్ల వరప్రసాద్. నాయకులు మలరాయుడు వెంకటేష్ ధనరాజ్. మల్లమ్మ. కవిత జ్యోతి, పార్వతి చిన్న భీమన్న పాల్గొన్నారు

## టిడిపి మండల కన్వీనర్ యాదవులకు కేటాయించండి..



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల టిడిపి కన్వీనర్ పదవి యాదవులకు కేటాయించాలని యాదవ సంఘం నాయకులు కాయల రమణ యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు కాయల రమణ యాదవ్ మాట్లాడుతూ శింగనమల మండలంలో టిడిపి పార్టీ గెలుపుకోసం యాదవులు కష్టపడి పనిచేయడం జరిగిందని తెలియజేశారు. టిడిపి పార్టీ బీసీల పార్టీ అని అందులో భాగంగా యాదవులకు టిడిపి మండల కన్వీనర్ కేటాయించాలని ఆయన తెలియజేశారు.

## కిషోర వికాసంపై ప్రత్యేక అవగాహన సదస్సులు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల వ్యాప్తంగా ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని సచివాలయాలలో కిషోరి వికాసం వేసవి సెలవులలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించినట్లు ఐసిడియస్ సూపర్ వైజర్ ధనలక్ష్మి తెలియజేశారు.11నుండి 18 సంవత్సరాల బాలికలకు ప్రతి మంగళవారం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కిషోరి బాలికలు సాధికారత వైపు పయనించేలా ప్రతివారం అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలియజేశారు. శింగనమల 4వ అంగన్వాడీ సెంటర్ లో ఈ వారం థీమ్ యోగా, వ్యాయామాలు,క్రీడలు,విద్య గురించి వివరించామని తెలియజేశారు. దూర విద్య ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్, ఓపెన్ డిగ్రీ గురించి వివరించారు. కిషోరి బాలికలకు అవగాహన కల్పించడంతో పాటు పోషకాహారం, ఆరోగ్యం, రుతుక్రమ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ధనలక్ష్మి, మహిళా కానిస్టేబుల్ శిల్పా,ఏఎన్ఏం శైలజా,వీఆర్ ఓ తాతయ్య, అంగన్వాడి కార్యకర్తలు భారతి, ప్రమీలా, ఆదిలక్ష్మి, రామాంజినమ్మ, రుషింగమ్మ, శ్రావణి, పుష్పావతి, మునిలక్ష్మి, కొల్లేశ్వరి, ఆయాలు ,కిషోరి బాలికలు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను మంగళ వారం నల్లమాడలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. సినీ లోకానికి 50 ఏళ్ల పైబడి కథానాయకుడిగా కొనసాగి, అభిమానులు చెరగని ముద్ర వేసుకున్నట్టు తెలిపారు. హిందూపురం నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు మాజీ మంత్రి పల్లె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, ప్రధానోపాధ్యాయుడు చాంప్లా నాయక్, బ్రహ్మానంద రెడ్డి, సలాంఖాన్, మంజూరెడ్డి, గన్ రెడ్డి, డీలర్ నరసింహులు, మైలే రామచంద్ర, తెలుగు యూత్ నాయకులు శివప్రసాద్ రెడ్డి, హనుమంతు రెడ్డి, పుట్ల రవీంద్ర, పాపారాయుడు, అశ్వక్ ఖాన్, రామప్ప, నాయక్, అభి, అరవింద్ బాబు, మధుసూదన్ రెడ్డి, అశోక్ కుమార్, మహిళా నాయకురాలు మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ వెంటనే చేయాలి

### – ఏపీ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా 40 సంవత్సరాలకు పైగా పేదరిక నిర్మూలన, గ్రామీణ అభివృద్ధి, పేదలకు పక్కా గృహాలు, విద్య, వైద్య, క్రీడా రంగాలలో విశేష సేవలు అందించిన ఆర్డిటి సంస్థకు... విదేశీ నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడం సరైనది కాదని.... కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని ఏపీఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నిన్నే చిరంజీవి కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సువర్ణ రాజు ఆదేశాల మేరకు మంగళవారం ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులతో కలిసి ఆర్‌డిటి ప్రధాన కార్యాలయానికి వెళ్లి డైరెక్టర్ మంచు ఫెర్రర్, అన్నె ఫెర్రర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఆర్డిటి లేని అనంతపురం జిల్లా అని... ఊహించుకోలేమని.. ఆర్డిటి అందించిన సహాయం వల్లే.... నేడు ఎంతోమంది గ్రామీణ పేద విద్యార్థులు.. ఉన్నత చదువులు చదువుకొని మంచి స్థాయిలో ఉద్యోగాలు చేస్తున్నారని కొనియాడారు. సొంత ఇల్లు నిర్మించుకోలేని పేదలకు ఆర్ డి టి సొంత ఇల్లు నిర్మించి ఇచ్చిందన్నారు. ఇలా ఎన్నో రంగాలలో ఆర్డిటి పేదలకు సాయం అందించిందని, ఆర్డిటి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ కోసం ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాడేందుకు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగ రామాంజనే యులు, జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు హనుమంతు, ఏపీ ఎమ్మార్పీఎస్ కళ్యాణ దుర్గం తాలూకా అధ్యక్షులు పాల్వాయి సుధాకర్ , రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు తుమ్మేర్ల సాకే నర్సింహులు, జిల్లా నాయకులు పసులూరు ఓబుళపతి, కొండపల్లి సూరి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశం వల్ల ఎటువంటి ఉపయోగం లేదు..

### – అధికారులపై ఎమ్మెల్యే పల్లె సింధూర ఆగ్రహం..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపల్ సర్వసభ్య సమావేశం జరపడం వల్ల ఎటువంటి ఉపయోగం లేదని, అధికారులు బాధ్యతారహితంగా ప్రవర్తించడంపై ఎమ్మెల్యే పల్లె సింధూర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పుట్టపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ తుంగ ఓబులపతి అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం జరిగింది. అధికారులు కౌన్సిల్ సమావేశంలో తీర్మానించిన వాటిని అమలు చేయకుండా, తమకు ఇష్టం ఉన్న బిల్లులు చేసుకుంటూ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వీధులలో తాగునీటి సమస్యతో పాటు వీధి దీపాలు వెలగడం లేదని, వీధులు అపరిశుభ్రంగా ఉన్నాయని, రహదారులపై డ్రైనేజీ నీరు ప్రవహిస్తుందని తదితర సమస్యలను గత నాలుగు సమావేశాల నుంచి అధికారుల దృష్టికి తెస్తున్నప్పటికీ వాటిని పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మూడు సంవత్సరాల నుంచి చేసిన పనులకు అధికారులు బిల్లులు చెల్లించడం లేదని, బిల్లులు చేయడానికి తమతోనే లంచాలు డిమాండ్ చేస్తున్నారని సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు మాట కార్మికులు వినడం లేదని, మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో చెత్తాచెదారం తొలగించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యా రంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నెల 15వ తేదీ పుట్టపర్తి మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు బాధ్యతతో పనిచేసి పుట్టపర్తి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నేడు జరిగిన అత్యవసర సర్వసభ్య సమావేశం వల్ల ఎటువంటి ఉపయోగం కనిపించడం లేదని, వారం రోజుల తర్వాత తిరిగి సమావేశం ఏర్పాటు చేయాలని, ఆ సమయానికి అధికారులు తమ ప్రణాళికతో సమావేశానికి రావాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి చైర్మన్ గా మీరు ఎందుకు చొరవ తీసుకోలేదని చైర్మన్ ఓబులపతిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు చైర్మన్ తో పాటు అధికారుల తీరుపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేస్తూ, వీరి పనితీరు వల్ల తాము వార్డులలో ప్రజలనుంచి విమర్శలు ఎదుర్కొంటున్నామన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ పది రోజుల క్రితం తాను పుట్టపర్తి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించానని, మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యుల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ సమస్య ఉన్న సభ్యులు గాని ప్రజలు కానీ తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## బండి మల్లికార్జునకు పితృ వియోగం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మలక వేముల క్రాస్ కు చెందిన కురవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం నాయకులు బండి మల్లికార్జున తండ్రి గంగులప్ప(66), రోడ్డు ప్రమాదానికి గురయ్యే చికిత్స పొందుతూ మంగళవారం స్వగృహంలో మృతి చెందారు.గత నెల 16వ తేదీన మలక వేముల క్రాస్ లోని తమ ఇంటి సమీపాన జాతీయ రహదారిపై వెళుతుండగా కదిరి వైపు నుంచి అనంతపురం వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు కాగా అప్పటినుండి చికిత్స పొందుతున్న గంగులప్ప మంగళవారం ఉదయం మృతి చెందాడు. తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్న మల్లికార్జున ను తెలుగుదేశం నాయ కులు రమేష్ బాబు, మనోహర్, నరసింహ యాదవ్, పలువురు తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కిషోర వికాసంపై అవగాహన

అనంతపురం మేజర్ న్యూస్ : నగరంలోని మంగళవారీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కిషోరి వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిస్తూ బాలికలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ప్రధానంగా పరిసరాలను శుభ్రం చేసుకోవడంతో పాటుగా తప్పనిసరిగా తమ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ జమున పాల్గొన్నారు.

## యోగడే కార్యక్రమంని జయప్రదం చేయండి... రాగేని రామాంజి



శింగనమల,మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలా లోను ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలోను యోగ డే కార్యక్రమంను జయపద్రం చేయాలని పుట్లూరు బిజెపి నాయకులు రాగేనీ రామాంజి యాదవ్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా యోగ డే కార్యక్రమంను తీసుకొచ్చారని అన్నారు.యోగ చేయడం వలన విద్యార్థులకు మానసిక,శారీరకంగా ఆరోగ్యం ,జ్ఞాపక శక్తి పెరుగడంతో పాటు ఆనందం కలుగుతుందని తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజలు అందరు కలిసి యోగ డే ని జయప్రదం చేయాలని విజప్తి చేశారు.